శుభవార్త

వ్యాపారస్తులకూ, ఫర్నిచరు షాపులు వారికీ, ఇంజ, ఉజమానులకూ గమనిస్తున్నారు, గొప్ప అవకాశము. నవీన్నైరా లన్ని సైజుల పీసెస్ అతి తక్కువ రేట్లలో అమ్మబడును. కుర్చీలు, డైనింగ్ టేబుల్, డ్రస్సింగ్ టేబులు, మంచములు, టేపాయులు, ఫర్నిచరు సో రూములకు, స్వీట్ షోకేసులకు ఉపయోగము.

నవరంగ్ ఇండస్ట్రీస్

గోపాలకృష్ణరోడ్డు, నవరంగ్ థియేటరు పక్క, విజయవాడ-2.

ఉదయం ***

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

విజయవాడ
సోమవారం
19—8—1974

THE ANDHRA PATRIKA
Regd. H / VJ. NO. 49

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

పుటలు : 4
వెల : 25 పైసలు

ఆరోగ్యకరము పుష్టికరము అయిన సరిగ్గా ఆరు నెలలు

సాధన శుక్రసంజీవన్

మిక్కిలి శక్తివంతమైన బూస్ట్ & అనాబలము

సాధన ఔషధాలయము

రాష్ట్రపతి అధికారాల, వినియోగ పద్ధతులు: శ్రీ గిరి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 18: రాష్ట్రపతిపదవికి రాజ్యాంగం వివాదానికి అస్కారం లేని ప్రాధాన్యంతో కూడిన హోదాను ఇచ్చి ఉన్నప్పటికీ బాధ్యతాయుతమైన ప్రభుత్వ ప్రతిపత్తిని తగ్గించే పని ఏదీ ఎక్కడ చేయరాదని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు అన్నారు.

ఆ పదవి పొందవలసిన నైతిక అధికారమేదానికి నిజమైన అర్థం, శక్తి ఇస్తుందని అని కూడా శ్రీ గిరి ఇక వారం రోజులు మాత్రమే రాజ్యాధినేత పదవిలో కొనసాగనున్న తరుణంలో పి. టి. ఐ విలేకరికిచ్చిన ఇంటర్వ్యూలో తెల్పారు.

రాష్ట్రపతి పదవికి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేసి గెలుపొందిన తాను, ఐదేళ్ల పదవీకాలంలోనూ స్వతంత్రంగానే వ్యవహరించానని అన్నారు. అందువల్లనే కాంగ్రెసు వాదులు కాక, ఎతిఎక్స నాయకులు కూడా జాతీయ ప్రాముఖ్యం గల విషయాలపై వారి అభిప్రాయాలను తెల్పేందుకు తరచు తనవద్దకు వచ్చారని విశ్వసిస్తున్నానన్నారు.

ఐదు ప్రభుత్వ వ్యవస్థలో రాష్ట్రపతి, ప్రధానమంత్రికి మధ్య సంబంధాలకి గల ప్రాముఖ్యాన్ని నొక్కి చెబుతూ, ప్రభుత్వాన్ని గూర్చి నిరంతరం ఆరా తీసికోగల లేకుండా వ్రేళ్ళగా చర్చించడం ద్వారా రాష్ట్రపతి ప్రయోజనకరమైన పాత్ర నిర్వహించ వచ్చు పని, తాను, ప్రధానమంత్రి ఆపని చేశారని శ్రీ గిరి అన్నారు

రాష్ట్రపతి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పని చేయాలన్న భావం మన రాజ్యాంగాన్ని తారుమారు చేయడమే పని శ్రీ గిరి తెల్పారు. అయినప్పటికీ రాష్ట్రపతి సలహాలు ఇస్తుచున్నవని కూడా ఆయన అన్నారు దేశాన్ని ఎదుర్కొంటున్న కొన్ని అత్యవసర సమస్యలకు పరిష్కారం కనుగొనేందుకు యథాశక్తి నేను ఎప్పటికప్పుడు ఇవ్వబడ్డ ప్రతిపాదనలు చేశాను.

'సమిష్టి వ్యవసాయ క్షేత్రాల ఏర్పాటు ద్వారా ఉపాధి సదుపాయాల కల్పనకు నేను సూచించిన పథకాన్ని చిత్తశుద్ధితో అమలు జరిపితే, గ్రామాలలో నూతనంగా సాంఘిక విప్లవాన్ని సాధించిన వారవుతారు అవుతారు.

అత్యవసర కార్యక్రమాలు తరచు ప్రారంభం కాక మునుపే అంతరిస్తాయని మనం దరికీ తెలుసు.

మెరుపుబాటు అయిన, స్వయంగా నిలువగలిగిన కార్యక్రమాలను మనం రూపొందించుకోవాలి. పంచాయతీ స్థాయిలో ఆహార ధాన్యాలను సేకరించడం, నిజాయితీతో కూడిన సమర్థవంతమైన ప్రభుత్వ పంపిణీ వ్యవస్థను ఏర్పరచుకొనడం అవసరం. ప్రజలందరికీ న్యాయంగా ఆహారధాన్యాలను లభించజేయడానికి ఇదిగగ్గక్కటే ఆచరణయోగ్యమైన పథకం.

ఆదికోత్పత్తి సాధనకు జాతీయ చేతన విధానాన్ని రూపొందించుకొనడానికి ప్రాముఖ్యం ఇవ్వాలి.

ప్ర: కార్మిక నాయకుడుగా, రాష్ట్ర మంత్రిగా, కేంద్ర మంత్రిగా, రాయబారిగా, గవర్నర్, ఉపరాష్ట్రపతి, చివరకు రాష్ట్రపతిగా విస్తృతమైన అనుభవం గల మీరు రాష్ట్రపతి పదవిని ఏ దృక్పథంలో చూశారు?

జ: రాష్ట్రపతి పదవికి గల ప్రాధాన్యత రాజ్యాంగంలో స్పష్టంగా పేర్కొన్నారు. అయితే రాష్ట్రపతికి గల నైతిక అధికారమే ముఖ్యమైనది. రాష్ట్రపతి ఏ పార్టీని అభిమానించని వ్యక్తిగాను, రాజకీయ పార్టీలకు దూరంగాను ఉండి దేశ ప్రజల సంక్షేమం కొరకు సుముఖంగా కార్మికవర్గం కామ్రేడ్‌లతో బంధాలు కొనసాగించుకునేందుకు ఎదురు చూస్తున్నానని ఆయన తెల్పారు.

ఇంటర్వ్యూ పూర్తిపాఠం

ప్రశ్న: ఇక కొద్ది రోజులలో పదవీ కాలం పూర్తి అయి మీరు పదవీవిరమణం చేయబోతున్నారు. ఈ ఐదేళ్ల పదవీకాలాన్ని గూర్చి మీ అభిప్రాయం ఏమిటి?

శ్రీ గిరి: నేను ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఈ పదవికి పోటీ చేశాను మీకు, ఆ మాటకు వస్తే యావద్దేశానికి తెలుసు. నన్ను ఏ రాజకీయ పక్షం గాని, వర్గం గాని అభ్యర్థిగా నిల్పలేదు. నా అంతరాత్మ ప్రబోధాన్ని అనుసరించి పోటీ చేయాలని నాకు నేనే నిర్ణయించుకున్నాను.

నేను ఈ విషయం ఎందుకు చెబుతున్నానంటే రాష్ట్రపతిగా నా ఐదేళ్ల పదవీ కాలంలోనూ ఈ ప్రతిపత్తి నిల్పుకునేందుకు నేను ప్రయత్నించాను. అందువల్లనే జాతీయ ప్రాముఖ్యం గల సమస్యలపై తమ అభిప్రాయాలను తెల్పేందుకు కాంగ్రెసువాదులే కాక, వివిధ ప్రతిపక్షాల నాయకులు, సభ్యులు కూడా నా వద్దకు వచ్చేవారని నేను విశ్వసిస్తున్నాను. రాష్ట్రపతికి రాజ్యాంగం విధించిన పరిమితులు ఏమిటో వారికి తెలుసు. అయినప్పటికీ వారు వచ్చే వారు. 1970 లో యు. పి. లో వచ్చిన రాజకీయ సంక్షోభమే కాదన్నండి, లేదా సుప్రీమ్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి నియామకంపై వచ్చిన వివాదమే కాదన్నండి, లేదా గుజరాత్‌లో ఏర్పడిన పరిస్థితియే కాదన్నండి, ఇటీవల జరిగిన రైల్వే సిబ్బంది సమ్మెయే కాదన్నండి వారు నా వద్దకు వచ్చి తమ అభిప్రాయాలు తెల్పేవారు. రాజకీయ నాయకులతో ఇలాంటి సమావేశాలవల్ల వీటన్నిటితో నాకు వ్యక్తిగతమైన సంబంధం ఏర్పడిందన్న భావం కలిగింది.

"నా పదవీకాలాన్ని యావత్తు దృష్టిలో ఉంచుకుని చూచినప్పుడు, సాధించిన ఫలితాలు నాకు సంతృప్తి కలిగించాయని చెప్పలేకపోయినప్పటికీ— విధానాలను, కార్యక్రమాలను అమలు చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీదనే ఉన్నది. దేశాన్ని ఎదుర్కొంటున్న కొన్ని అత్యవసర సమస్యలకు పరిష్కారం కనుగొనేందుకు యథాశక్తి నేను ఎప్పటికప్పుడు ఇవ్వబడ్డ ప్రతిపాదనలు చేశాను.

ప్ర: రాష్ట్రపతి ఒక రబ్బరు స్టాంపుగా ఉన్నారని దేశంలో తీవ్రమైన విమర్శ ఉన్నది. ఇది నిజమేనని మీరు అంగీకరిస్తారా?

జ: రబ్బరు స్టాంపు వాడను కేవలం రాజకీయపరంగా వాడుతున్న అర్థంలేని పదం. మనం ఒక లిఖిత రాజ్యాంగానికి లోబడి పనిచేస్తున్నాము. రాజ్యాంగం ప్రకారం ఏర్పడిన వివిధ విభాగాల మధ్య సుస్థిరమైన సంబంధాలు ఉండటం రాజ్యాంగంలో ముఖ్య సూత్రంగా చెప్పాలి. ఈ వర్గాలు ఒకదానితో ఒకటి పోటీతో పనిచేయటం కాని పరస్పర విశ్వాసంతో పనిచేయాలి. దీని వలన రాజ్యాంగబద్ధమైన ప్రభుత్వం సాంప్రదాయాలను నిలబెట్టడానికి వీలవుతుంది.

ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాష్ట్రపతి వ్యవహరించాలనటం రాజ్యాంగాన్ని నాశనం చేయటమే అవుతుంది. అయితే దీనివలన ప్రజాస్వామ్య సూత్రాలను బలంగా పాటించాలని రాష్ట్రపతి పట్టుబట్టరాదు అని కోవటం తప్పు.

ప్ర: రాష్ట్రపతి స్వతంత్రంగా వ్యవహరించాలనుకోవటం, పార్లమెంటు విశ్వాసానికి లోబడి పనిచేసే ప్రభుత్వం గల ప్రజాస్వామ్య వ్యవస్థ ఈ పార్లమెంటును ఎన్నుకుంటున్న ప్రజలు ఈ అంశాలన్నింటికి ఎలా సమస్వయం ఉండాలని మీరు భావిస్తున్నారు.

జ: పార్లమెంటు విశ్వాసంతో పనిచేసే ప్రభుత్వం గల పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ ఈ పార్లమెంటును ఎన్నుకుంటున్న ప్రజలు ఈ అంశాన్నింటికి ఎలా సమస్వయం ఉండాలని మీరు భావిస్తున్నారు.

జ: పార్లమెంటు విశ్వాసంతో పనిచేసే ప్రభుత్వం గల పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ ఈ పార్లమెంటును ఎన్నుకుంటున్నాము. పార్లమెంటు అదుపులో, పార్లమెంటు పర్యవేక్షణలో గల మంత్రులు యీ వ్యవస్థను నడుపుతున్నారు.

అన్ని విషయాలు తెలుసుకునే హక్కు రాష్ట్రపతికి వున్నదనటం నాకు ఎలాంటి సందేహం లేదు. ప్రభుత్వాన్ని హెచ్చరించే హక్కు కూడా రాష్ట్రపతికి వున్నది. అయితే ప్రజలకు పార్లమెంటుకు బాధ్యత వహించి వ్యవహరించే ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాష్ట్రపతి ఏమీ చేయరాదు.

ప్రశ్న: రాజ్యాంగ పరిధిలో రాష్ట్రపతి పదవి మరింత ప్రయోజనకరంగా పనిచేస్తూంగా చేయటానికి మీరు ఏమయినా సూచనలు యిస్తారా?

జ: రాష్ట్రపతి పదవి ప్రయోజనకరమైనదే లేదనీ ఆయన ఘట్టాలను బట్టి వుంటుంది. రాష్ట్రపతిగా వ్యవహరించటంలో ఏమయినా పరిమితులు వున్న విషయం నాకు అనుభవానికి రాలేదు. ఇక్కడ రాష్ట్రపతికి ప్రధానికి మధ్య గల సంబంధాలు చాలా ముఖ్యమైనవి. వీరిద్దరు ప్రభుత్వ నిర్వహణను గురించి అడపాదడపా పరస్పర అభిప్రాయాలు తెలుపుకొంటుంటే— నేను ప్రధాని తెలుపుకున్నట్లుగా— మీ ప్రశ్నకు పరిష్కారమైన జవాబు లభిస్తుంది.

ప్ర: దేశంలో కొన్ని ఉన్నత పదవులకు రాష్ట్రపతి చేసిన నియామకాలను గురించి మీ మధ్య వివాదాలు బయలుదేరాయి. ఈ నియమకాలు విషయంలో రాష్ట్రపతి తన విచక్షణాధికారాన్ని ఉపయోగించాలని మీరు భావిస్తున్నారా?

శ్రీ గిరి: ఇక్కడ కూడా ప్రభుత్వ అభిప్రాయాలను భిన్నంగా రాష్ట్రపతి ప్రవర్తించ కూడదు. అయితే ముందుగా సంప్రతింపులు జరుగటానికి వీలుగా ఒకయంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తే ప్రజల విశ్వాసం చూరగొనటానికి వీలు కలుగుతుంది. ఉన్నతపదవులలో నియామకాల విషయంలో పార్లమెంటు కొన్ని పద్ధతులను ఏర్పాటు చేయవచ్చు. రాష్ట్ర గవర్నర్‌లు, సుప్రీం కోర్టు న్యాయమూర్తులు, కంట్రోలర్ ఆడిటర్‌జనరల్, ఎన్నికల ప్రధానాధికారి మొదలైన పదవుల విషయంలో ప్రజలు చూపుతున్న శ్రద్ధను దృష్టిలో పెట్టుకొనాలి.

ప్ర: రాష్ట్రపతి ఒక రబ్బరు స్టాంపుగా ఉన్నారని దేశంలో తీవ్రమైన విమర్శ ఉన్నది. ఇది నిజమేనని మీరు అంగీకరిస్తారా?

జ: రబ్బరు స్టాంపు వాడను కేవలం రాజకీయపరంగా వాడుతున్న అర్థంలేని పదం. మనం ఒక లిఖిత రాజ్యాంగానికి లోబడి పనిచేస్తున్నాము. రాజ్యాంగం ప్రకారం ఏర్పడిన వివిధ విభాగాల మధ్య సుస్థిరమైన సంబంధాలు ఉండటం రాజ్యాంగంలో ముఖ్య సూత్రంగా చెప్పాలి. ఈ వర్గాలు ఒకదానితో ఒకటి పోటీతో పనిచేయటం కాని పరస్పర విశ్వాసంతో పనిచేయాలి. దీని వలన రాజ్యాంగబద్ధమైన ప్రభుత్వం సాంప్రదాయాలను నిలబెట్టడానికి వీలవుతుంది.

ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాష్ట్రపతి వ్యవహరించాలనటం రాజ్యాంగాన్ని నాశనం చేయటమే అవుతుంది. అయితే దీనివలన ప్రజాస్వామ్య సూత్రాలను బలంగా పాటించాలని రాష్ట్రపతి పట్టుబట్టరాదు అని కోవటం తప్పు.

ప్ర: రాష్ట్రపతి స్వతంత్రంగా వ్యవహరించాలనుకోవటం, పార్లమెంటు విశ్వాసానికి లోబడి పనిచేసే ప్రభుత్వం గల ప్రజాస్వామ్య వ్యవస్థ ఈ పార్లమెంటును ఎన్నుకుంటున్న ప్రజలు ఈ అంశాన్నింటికి ఎలా సమస్వయం ఉండాలని మీరు భావిస్తున్నారు.

జ: పార్లమెంటు విశ్వాసంతో పనిచేసే ప్రభుత్వం గల పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ ఈ పార్లమెంటును ఎన్నుకుంటున్నాము. పార్లమెంటు అదుపులో, పార్లమెంటు పర్యవేక్షణలో గల మంత్రులు యీ వ్యవస్థను నడుపుతున్నారు.

అన్ని విషయాలు తెలుసుకునే హక్కు రాష్ట్రపతికి వున్నదనటం నాకు ఎలాంటి సందేహం లేదు. ప్రభుత్వాన్ని హెచ్చరించే హక్కు కూడా రాష్ట్రపతికి వున్నది. అయితే ప్రజలకు పార్లమెంటుకు బాధ్యత వహించి వ్యవహరించే ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాష్ట్రపతి ఏమీ చేయరాదు.

ప్రశ్న: రాజ్యాంగ పరిధిలో రాష్ట్రపతి పదవి మరింత ప్రయోజనకరంగా పనిచేస్తూంగా చేయటానికి మీరు ఏమయినా సూచనలు యిస్తారా?

జ: రాష్ట్రపతి పదవి ప్రయోజనకరమైనదే లేదనీ ఆయన ఘట్టాలను బట్టి వుంటుంది. రాష్ట్రపతిగా వ్యవహరించటంలో ఏమయినా పరిమితులు వున్న విషయం నాకు అనుభవానికి రాలేదు. ఇక్కడ రాష్ట్రపతికి ప్రధానికి మధ్య గల సంబంధాలు చాలా ముఖ్యమైనవి. వీరిద్దరు ప్రభుత్వ నిర్వహణను గురించి అడపాదడపా పరస్పర అభిప్రాయాలు తెలుపుకొంటుంటే— నేను ప్రధాని తెలుపుకున్నట్లుగా— మీ ప్రశ్నకు పరిష్కారమైన జవాబు లభిస్తుంది.

ప్ర: దేశంలో కొన్ని ఉన్నత పదవులకు రాష్ట్రపతి చేసిన నియామకాలను గురించి మీ మధ్య వివాదాలు బయలుదేరాయి. ఈ నియమకాల విషయంలో రాష్ట్రపతి తన విచక్షణాధికారాన్ని ఉపయోగించాలని మీరు భావిస్తున్నారా?

శ్రీ గిరి: ఇక్కడ కూడా ప్రభుత్వ అభిప్రాయాలను భిన్నంగా రాష్ట్రపతి ప్రవర్తించ కూడదు. అయితే ముందుగా సంప్రతింపులు జరుగటానికి వీలుగా ఒకయంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తే ప్రజల విశ్వాసం చూరగొనటానికి వీలు కలుగుతుంది. ఉన్నతపదవులలో నియామకాల విషయంలో పార్లమెంటు కొన్ని పద్ధతులను ఏర్పాటు చేయవచ్చు. రాష్ట్ర గవర్నర్‌లు, సుప్రీం కోర్టు న్యాయమూర్తులు, కంట్రోలర్ ఆడిటర్‌జనరల్, ఎన్నికల ప్రధానాధికారి మొదలైన పదవుల విషయంలో ప్రజలు చూపుతున్న శ్రద్ధను దృష్టికి తెల్పారు.

తన గదిలో నుండిమేజిస్ట్రేటుమాట్లాడుచు గమనించిన పోలీసులు అక్కడినుండి వెళ్ళిపోయారు.

అబ్దుల్లా చర్చల ద్వారా కాశ్మీరు సమస్య పరిష్కారానికి కృషి: స్వరణ్ సింగ్ సమర్థన

హైదరాబాద్, ఆగస్టు 18: పాకిస్తాన్‌తో సంబంధాలను పెంపొందించుకొనటానికి భారత్ చేస్తున్న కృషిని, షేక్ అబ్దుల్లాతో చర్చల ద్వారా కాశ్మీరు సమస్యను పరిష్కరించటానికి కేంద్రప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ సమర్థించారు

హైదరాబాద్‌లోని ఆసియా అధ్యయన మండలి సమావేశంలో శ్రీ సింగ్ ప్రసంగిస్తూ పాకిస్తానును మరింత బుజ్జగించాలన్న ఆకాంక్ష భారత్‌కు లేదనీ అలా చేస్తే అక్కడ బయటి శక్తులు చోటు చేసుకుంటాయని భారత్‌కు తెలుసునని వివరించారు.

"భారత్—ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితి" అనే అంశంపై శ్రీ స్వరణ్‌సింగ్ ప్రసంగించారు.

సిమ్లా ఒప్పందంపై జరగవలసిన చర్చలలో పాల్గొనటానికి భారత అణు పరీక్ష తరువాత పాకిస్తాన్ నిరాకరించటం పట్ల భారతప్రభుత్వం ఎంతో ఆశ్చర్య పోయింది. అయితే పాకిస్తాన్ చేసిన పొరపాటు వారే తెలుసుకుని దిద్దుకుంటారని శ్రీ స్వరణ్‌సింగ్ ఆశాభావం వెలిబుచ్చారు.

"పాకిస్తాన్ తప్పుదారిబట్టినా, ఆ తప్పు దారి నుండి సరి అయిన మార్గంలోకి వచ్చినా వారు అలా ఎందుకు చేశారు అని మనం ప్రశ్నించవచ్చు" అని శ్రీ స్వరణ్ సింగ్ అన్నారు.

ఏహమ్మదాలీ జిన్నా నుండి జుల్ఫికర్ అలీ భుట్టో వరకు పాకిస్తాన్ విషయంలో భారత్ ఒకే విధంగా అన్ని సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్న విధానాన్ని పాటిస్తున్నప్పటికి చెబుతూ శ్రీ సింగ్ అనేక ఉదాహరణలను చూపించారు. పాకిస్తానులో ఇప్పుడు ప్రజాస్వామ్య ప్రభుత్వం ఉన్నందుకు భారతదేశం సంతోషిస్తున్నదని ఆయన అన్నారు.

భారతదేశం ఇప్పుడు ఎంతో శక్తివంతంగ ఉన్నప్పటికీ బలప్రయోగంతో ఏ సమస్యను పరిష్కరించాలని భారత్ కోరడం లేదని ఆయన అన్నారు. బలప్రయోగం జరుపబోమని పాకిస్తానుకు భారత్ యిచ్చిన హామీ ఒక ముఖ్యమయిన సౌకర్యంగా పాక్ ప్రభుత్వం భావించాలని విదేశాంగమంత్రి అన్నారు.

షేక్ అబ్దుల్లాతో చర్చలు

షేక్ అబ్దుల్లాతో భారతప్రభుత్వం జరుపుతున్న చర్చల విషయంలో దేశంలో కొన్ని వర్గాలు, కొన్ని విదేశాలు ఎందుకు లభ్యంతరం చెబుతున్నారో అర్థం కావటం లేదని శ్రీ సింగ్ అన్నారు. దేశంలో ఒక నాయకునితో ప్రభుత్వం జరుపుతున్న చర్చలలో జోక్యం చేసుకుంటే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

జమ్మూ కాశ్మీర్ భారతదేశంలో విలీనం కావటం తిరుగులేని సత్యం. అటువంటప్పుడు భారతప్రభుత్వం షేక్ అబ్దుల్లాతో జరుపుతున్న చర్చలను విదేశాలు ఎలా అభ్యంతర పెట్టగలవని ఆయన ప్రశ్నించారు.

షేక్ అబ్దుల్లా ఇప్పుడు మతసామరస్యం, సోషలిజం, ప్రజాస్వామ్యాలను గట్టిగా బలపరుస్తున్నారు. జమ్మూ కాశ్మీర్ భారత్‌లో చేరిన విషయాన్ని ఇప్పుడు షేక్ అంగీకరిస్తున్నారు. ఈ పరిణామం మంచిది అవునా కాదా అని శ్రీ సింగ్ అడిగారు.

కాశ్మీరు విలీనాన్ని బలపరచి భారత్ ప్రభుత్వంతో చర్చలు జరపాలని షేక్ అబ్దుల్లా కోరుతుంటే కాదని ప్రభుత్వం ఎలా అనగలదు అని శ్రీ సింగ్ అన్నారు.

సమావేశంలో ఒక గంటసేపు ప్రసంగించిన తరువాత ప్రేక్షకులు వేసిన ప్రశ్నలకు ఆయన జవాబు చెప్పారు.

ఆఫ్‌గన్‌తో సంబంధాలు

ఆఫ్‌ఘనిస్తాన్‌తో భారత్‌కు అనాదిగా మంచి సంబంధాలున్నాయని శ్రీ సింగ్ అన్నారు. ఆఫ్‌ఘనిస్తాన్‌లో రిపబ్లిక్ ప్రభుత్వం ఏర్పడగానే దీనిని గుర్తించిన మొదటి దేశం భారత్. అందువేత కాబూల్‌పై పాక్ జెండా ఎగరగలదని పాకిస్తాన్ బెదరించినప్పుడు భారత్ ఎంతో ఆందోళనచెందింది. ఆఫ్‌ఘనిస్తాన్‌కు భారత సానుభూతి కనపరచింది అని శ్రీ సింగ్ అన్నారు.

ఇరాన్‌తో సత్సంబంధాల కోసరం రెండు సంవత్సరాలుగా భారత్ ఎంతో శ్రమపడి ప్రయత్నాలు చేసి గణనీయమైన ఫలితాలు సాధించినట్లు శ్రీ సింగ్ అన్నారు.

—:o:—

అహ్మదాబాద్‌లో విద్యార్థికి కత్తిపోట్లు

అహ్మదాబాద్, ఆగస్టు 18: అహ్మదాబాద్ కళాశాల విద్యార్థి సంఘం ఎన్నికల సందర్భంగా నిన్న అల్లరి జరిగింది. కత్తిపోట్లకు గురయిన ఒక విద్యార్థినిఆసుపత్రిలో చేర్చారు. ఇద్దరు విద్యార్థులను పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు.

ఒక మహిళా విద్యార్థి పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్న ఇద్దరు విద్యార్థులకు అడ్డు చెప్పిన విద్యార్థి కత్తి పోట్లకు గురయాడు.



"మరి ధరల మాటో !"

ఆగస్టు 23న బీహార్‌లో సామూహిక నిరాహారదీక్ష

పాట్నా, ఆగస్టు 18: బిహార్‌లో ప్రస్తుతం జరుగుతున్న ఆందోళనలో సత్యాగ్రహులపై ప్రభుత్వం జరుపుతున్న అత్యాచారాలకు నిరసనగా ఆగస్టు 23 న ఉదయం 7 గంటలనుండి 12 గంటల వేపు సామూహిక నిరసన దీక్షలు జరుగుతాయని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ తెలియజేశారు.

గత శుక్రవారంనాడు ప్రతిపక్ష నాయకులు, చాత్ర సంఘర్ష సమితి పాట్నా జనసంఘర్ష సమితి ప్రతినిధుల సమావేశంలో యీ నిర్ణయం తీసుకున్నారు.

ఆగస్టు 23 న సల్ల దినంగా పరిగణించాలనీ, ఆ రోజు ప్రజలంతా నిరాహారదీక్షలు జరిపి పూరేగింపులు, సభలు జరుపాలనీ శ్రీ జయప్రకాశ్ కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిరోజు జరుపుతున్న అత్యాచారాలకు అంతు లేకుండా పున్నదని ఆయన అన్నారు.

—:o:—

బొంబాయి, ఆగస్టు 18క: విదేశీవస్తు పుదొంగచాటు వ్యాపారాన్ని నిరోధించడానికి జనసేనకార్యకర్తలు ఉద్యమం ప్రారంభించారు రక్షణబొంబాయికొలాబా ప్రాంతంలో గత అర్ధరాత్రి చెలరేగిన విధ్వంసంకాండలో పోలీసులు ఆయిదుగురు కార్యకర్తల ఆరెస్టు చేశారు.

మద్రాసు - హైదరాబాద్ విమానం: విజయవాడ మీదుగా ప్రయాణం రద్దుకు నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 18: మద్రాసు—హైదరాబాద్‌ల మధ్య తిరుపతి, విజయవాడల మీదుగా ప్రస్తుతం నడుపుతున్న విమాన సర్వీసునసవంబరు ఒకటవ తేదీ నుంచి విజయవాడతో సంబంధం లేకుండా వేసి తిరుపతి మీదుగానే నిర్వహించాలని ఇండియను ఎయిర్ లైన్సు సంస్థ నిర్ణయించింది. విజయవాడ కేంద్రంలో ప్రయాణికుల సంఖ్య చాలా తక్కువగా ఉంటున్నందువల్ల సంస్థ ఈ నిర్ణయాన్ని తీసుకున్నది.

సంస్థ ప్రతినిధి నేడిక్కడ ఈ విషయాన్ని ప్రకటిస్తూ ఈ సర్వీసు నుంచి విజయవాడను మినహాయించడంవల్ల తొలుత నిర్ణయించిన మార్గంలో అంటే తిరుపతి మీదుగా మద్రాసు హైదరాబాద్‌ల మధ్య విమానం రాకపోకలు జరుగుతాయని చెప్పారు.

తిరుపతికి విమానంలో ప్రయాణం చేసే యాత్రికుల సంఖ్య అధికంగా ఉండడంవల్ల సంస్థకు మంచి ఆదాయం వస్తున్నదనీ, అందుచేత ఈ సర్వీసును మద్రాసు హైదరాబాద్‌ల మధ్య నేరుగా కాకుండా తిరుపతిమీదుగా నడపడాన్ని కొనసాగించాలని సంస్థ అభిప్రాయపడిందని తెలుస్తోంది.

—:o:—

హైదరాబాదు, ఆగస్టు 18 ఒంటిగంటలోను, ఉస్మానియా విశ్వవిద్యాలయ పోలీసు స్టేషన్ యిలాకాలోను శనివారం 19 నుండి 24 వరకు నిషేధాజ్ఞలు పెట్టినట్లు పోలీసు కమిషనర్ నేడు ఉత్తర్వు జారీచేశారు.

సైప్రస్‌లో ఫెడరల్ రాజ్యాంగ వ్యవస్థ స్థాపనకు సన్నాహాలు

అంకారా, ఆగస్టు 18: సైప్రస్‌దీవిలో ఫెడరల్ రాజ్యాంగ వ్యవస్థ స్థాపనకు టర్కిష్ సైన్యం ఏర్పాట్లు పూర్తి చేసిన అనంతరం, సైప్రస్ రాజకీయ భవితవ్యంపై ఇప్పుడు జెనీవా చర్చలను పునరుద్ధరించడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు టర్కీ ప్రకటించింది.

ఏ సమయంలోనైనా జెనీవా చర్చల పునరుద్ధరణకు టర్కీ సిద్ధంగా ఉన్నదని, కాని బ్రిటన్‌కాని, గ్రీస్ కాని ఇందుకు సిద్ధంగా ఉన్నట్లుగ ఏమి సూచించలేదని టర్కీ ప్రధాని బులెంట్ ఎక్‌విట్ చెప్పారు.

సైప్రస్ ఫెడరల్ వ్యవస్థలో అంతర్భాగంగా స్వయం నిర్ణయ ప్రతిపత్తి గల టర్కిష్ సైప్రియాట్ రాష్ట్రం ఏర్పాటుకు తాము ఎంత భాగం ఆక్రమించుకోవాలని కోరుతున్నారో, ఆ ప్రాంతాన్ని టర్కిష్ సైన్యాలు ఆక్రమించుకున్నవని ప్రధాని విలేకరులకు చెప్పారు.

సైప్రస్‌లో ఫెడరల్ వ్యవస్థ ఏర్పాటయిందని, టర్కిష్ సైన్యం దాని సరిహద్దులను గుర్తు పెట్టిందని, టర్కిష్ సైప్రియాట్ నాయకుడు రావ్ కెంకటాష్ అన్నారు.

మొత్తం సైప్రస్ ఆక్రమించుకుని, ఆధిపత్యం చెలాయించగల సైనిక సామర్థ్యం టర్కీకి ఉన్నా, ఆ విధంగా చేయాలని టర్కీ ఎన్నడూ ఆలుకోలేదని టర్కీ ప్రధాని అన్నారు. సైప్రస్‌లోని సైనారిటీ టర్కిష్ సైప్రియాట్‌ల కోసం దీవిలో మూడవ వంతు భాగం స్వతంత్ర ప్రతిపత్తి గల రాష్ట్రంగా రూపొందించాలని మాత్రమే తాము కోరామని ఆయన అన్నారు

"విభజన మాకు ఇష్టంలేదు సైప్రస్ స్వతంత్ర దేశంగానే ఉండాలని మేము వాంఛిస్తున్నాము. ఫెడరల్ ప్రభుత్వం కింద ఈ దీవిలో రెండు స్వతంత్ర ప్రతిపత్తి గల వ్యవస్థలు ఉండాలన్నది మా అభిప్రాయం" అని కూడా ఆయన పేర్కొన్నారు

సైప్రస్ సంక్షోభంలో అమెరికా, రష్యాల నిర్మాణాత్మకమైన పాత్ర వహించినట్లు ఆయన చెప్పారు.

కర్నూలు ఎస్.ఐ.. పోలీసుల జబర్దస్తీ: వకీళ్ల ఖండన

కర్నూలు, ఆగస్టు 18: పట్టణ పోలీసు స్టేషన్ ఎస్. ఐ. కొందరు కానిస్టేబిళ్ల జబర్దస్తీ చర్యల పట్ల ఆగ్రహాన్ని వెల్లడిస్తూ, వారి చర్యలను ఖండిస్తూ స్థానిక న్యాయవాదుల సంఘం ఇటీవల ఏకగ్రీవంగా తీర్మానించింది.

ఎస్. ఐ., పోలీసుల చర్యలను చట్టవిరుద్ధమైనదిగా పేర్కొంటూ న్యాయవాదుల సంఘం యిలా తెలియజేసింది. "ఈ నెల 9 వ తేదీ ఉదయం 10 గంటలప్పుడు సబ్ ఇన్‌స్పెక్టరు వారంటు లేకుండానే స్థానిక లాడ్జింగ్ హౌస్‌లో ప్రవేశించి లక్ష్మీదేవి అనే ఆమెను బయటకు ఈడ్చుకువచ్చి కొట్టాడు. ఆమె చేతులను లాడ్జీలో వుండిన కొత్తవాడి చేతులకు కట్టివేసి వారిద్దరిని వీధుల వెంట వూరేగించారు.

పోలీసు స్టేషన్‌లో ఎస్. ఐ. లక్ష్మీదేవి కడుపుపై తన్నాడు. ఫలితంగా ఆమె స్పృహ లేకుండా పడి పోయింది. మధ్యాహ్నము ఆమెను అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచారు. పోకిరితనం చేసినట్లుఆమెపై ఆరోపించడం జరిగింది. తాను నేరం చేయలేదని ఆమె మేజిస్ట్రేటు ముందు చెప్పుకున్నది.

ఆ తరువాత లక్ష్మీదేవి లాడ్జికి చెందిన మరొక స్త్రీ వెంట ఆస్పత్రికి వెళ్లింది. తనకు తగిలిన గాయాలకు చికిత్స చేయించుకునేందుకు వెళ్లిన లక్ష్మీదేవిని పోలీసులు ఆస్పత్రినుండి పోలీసు స్టేషన్‌కు తీసుకు వెళ్లారు. 10 వ తేదీన ఆమెను సెంట్రల్ క్రైమ్ స్టేషన్‌కు తీసుకపోయి సాయంత్రం వదలి వేశారు.

13 వ తేదీన స్థానిక వకీలు శ్రీ ఎం. ఎల్లారెడ్డి

ప్రధానమయిన మార్గాలలో వచ్చే ఏడాది లోగా బస్సు సర్వీసుల జాతీయీకరణ

విశాఖ జిల్లాలో సర్వేఛార్జీల వసూలు సమస్యపై పరిశీలన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 18: విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం, శృంగవరపుకోట, బొబ్బిలి, పార్వతీపురుపల్లి తాలూకాల్లో గతంలో తప్పనిసరి సర్వే జరిగినప్పుడు సర్వే ఛార్జీలు రైతుల నుంచి వసూలుచేసి, ఇప్పుడు ఆ తప్పుడు సర్వేను సవరించుకోడానికి మళ్లీ చేస్తున్న సర్వే సందర్భంగా మరోసారు వసూలు చేస్తున్న విషయాన్ని పరిశీలన చేస్తామని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు శాసనసభలో చెప్పారు.

శ్రీ పి. సన్యాసిరావు (కు) ఈ విషయమై 341 వ నిబంధన క్రింద సభ దృష్టికి తెచ్చినప్పుడు శ్రీ వెంగళరావు పై విధంగా అన్నారు.

విశాఖపట్నం, ఆగస్టు 18 : రాష్ట్రంలో అన్ని ప్రధానమయిన రహదారులలో గల బస్సు సర్వీసులలో చాలా వాటిని ఈ సంవత్సరాంతంలోగాని, వచ్చే ఏడాది ఆరంభంలోగాని జాతీయం చేయాలని ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ నిర్ణయించింది.

రోడ్డు రవాణా సంస్థ జనరల్ మేనేజర్ శ్రీ అజిత్‌సింగ్ నిన్నఇక్కడ పత్రికా గోష్ఠిలో పై విషయాన్ని వెల్లడించారు. విశాఖజిల్లా కలెక్టరు శ్రీ జయభారతరెడ్డి కూడా పత్రికా గోష్ఠికి హాజరైనారు. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు గల జిల్లా, తాలూకా కేంద్రాలను రాష్ట్ర రాజధాని నగరంతో బస్సు సర్వీసులతో కలపాలని తమ ఉద్దేశ్యమని శ్రీ అజిత్‌సింగ్ చెప్పారు. ఇందు కోసం 400 కొత్త బస్సులను ప్రవేశపెట్టడం జరుగుతుందని అన్నారు. వేయి కొత్త బస్సుల కోసం తమ సంస్థ ఆర్డరు యిచ్చినదని ఆయన చెప్పారు. విశాఖ జిల్లాకే 120 బస్సులు అవసరమని ఆయన అన్నారు. అయిదవ ప్రణాళిక ఆఖరు నాటికి అన్ని సిటీ బస్సు సర్వీసులను జాతీయం చేయగలమని ఆయన ప్రకటించారు. విశాఖపట్నంలోను, కడప లోను 40 లక్షల రూపాయల ఖర్చుతో మరి రెండు ప్రాంతీయ మరమ్మత్తు కర్మాగారాలను నెలకొల్పడం జరుగుతుందని ఆయన అన్నారు. (స్వ.వి.)

మంచి క్లాసుకోసం విద్యార్థులు తిరిగి పరీక్షకు కూర్చోవచ్చు

వాల్తేరు, ఆగస్టు 18 : బి. ఏ., బి. ఎస్‌సి. బి.కాం. విద్యార్థులు ఒకసారి పరీక్షలకు కూర్చున్ని, తాము ఆశించిన క్లాసు సాధించుకోలేకపోయినట్లయితే, మంచి క్లాసు సంపాదించుకోడానికి ఆ విద్యార్థులు కొత్త స్కీం ప్రకారం తిరిగి బి. ఏ., బి. ఎస్‌సి., బి.కాం. పరీక్షలకు హాజరవడానికి సిండికేట్ అనుమతించిందని, ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అకడమిక్ కౌన్సిల్ ఆమోదానికి ఈ దిగువ షరతులకు లోబడి, మాడిఫైడ్ రెస్యులేషన్ క్రింద మారిగానే 74 సెప్టెంబరు—అక్టోబరులలో జరిగే పరీక్షలకు పార్ట్ II, పార్ట్ III లలో విద్యార్థులు పరీక్షలకు హాజరకావచ్చు. ఈ విద్యార్థులు పాటించాల్సిన షరతులు 1. మెయిన్‌లోగాని, అనుబంధ సబ్జక్టులలోగాని, విడివిడిగా సబ్జక్టులలో పరీక్షలకు కూర్చోరాదు.

2. తిరిగి పరీక్షకు కూర్చోవడానికి 50 రూపాయలు ఫీజు చెల్లించాలి. ఒక్కసారి మాత్రమే తిరిగి పరీక్షకు హాజరు కావాలి.

3. తిరిగి పరీక్షకు హాజరైన తప్పనియెడల, అంతకుపూర్వం విద్యార్థి సాధించుకొని ఉన్న ఫలితానికి భంగం ఉండరాదు.

రూ. 16.25 కోట్ల బుణ సేకరణ: రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

బొంబాయి, ఆగస్టు 18 : వచ్చేహారు రాష్ట్రప్రభుత్వాలు 205.25 కోట్ల రూపాయల మేరకు కొత్తగా బుణాలను సేకరించదలచుకున్నట్లు రిజర్వు బ్యాంకు నిన్ననొక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

ఈ బుణాల సేకరణ ఆగస్టు 27న ప్రారంభమయి ఆగస్టు 31న ముగుస్తుంది. నిర్ణీతమయిన మొత్తం ఈ లోపుగానే సమకూరితే 31కి ముందుగానే వీటి సేకరణను నిలిపివేస్తారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 16.25 కోటి రూపాయల మేరకు బుణాన్ని సేకరించ దలచుకున్నది. గుజరాత్, కర్నాటక, మహారాష్ట్ర, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వాలు కూడా తలా 16.25 కోట్ల రూపాయల బుణాలను సేకరించ నిర్ణయించుకున్నాయి. 1984 ఆగస్టు 27న ఈ బుణాలను తిరిగి చెల్లిస్తాయి. ఆరు శాతం వడ్డీ ఉంటుంది. ఈ బుణాలపై వచ్చే వడ్డీపై 1961 ఆదాయం పన్ను చట్టం క్రింద పన్ను విధించడానికి వీలు ఉంటుంది.

బ్యాలెట్ పెట్టెలు

న్యూఢిల్లీ, ఆగస్టు 18 : మహారాష్ట్ర, రాజస్థాను, యు.పి. ల నుంచి రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించిన బ్యాలెట్ పెట్టెలు నిన్న రాత్రికే పార్లమెంటు భవనానికి చేరగలవని భావిస్తున్నారు. ఎన్నికల అధికారి శ్రీ బి. ఎస్. బెనర్జీ నిన్నఇక్కడ విలేఖరులతో మాట్లాడుతూ, మిగతా రాష్ట్రాలనుంచి బ్యాలెట్ పెట్టెలు నేడు పాయంకాలానికల్లా వస్తాయని చెప్పారు. వోట్ల లెక్కింపు మాత్రం మంగళవారంనాడు ఉదయం 11.30 గంటలకు ప్రారంభమవుతుంది.

విదేశ నౌక నుంచి దొంగ సరుకు స్వాధీనం

బొంబాయి, ఆగస్టు 18 : మార్జీపురు నౌక "వోషిస్ట్రీస్" అనే నౌక నుంచిబొంబాయి కస్టమ్సు అధికారులు రు. 26,40,480 కిమ్మతుచేసే ఎలాక్ట్రానిక్‌పాకెట్‌కాలిక్యులేటర్లు, విదేశవస్త్రాలు వగైరాలు పట్టుకున్నారు.

కస్టమ్సు అధికారి పి. టి. ఐ. విలేఖరితో మాట్లాడుతూ దుబాయ్ నుంచి తరు నౌక వచ్చిందని దాని అధికారులు చెప్పారని, ఆ తర్వాత నౌకను సోదాచేయగా, వివిధ భాగాలలో గుప్తంగావుంచిన విదేశీవస్తువులు దొరికాయన్నారు.

డాక్టరు కబుర్లు

పెప్టిక్–అల్సర్–2

గతవారంలో పెప్టిక్ అల్సర్‌ను గురించి, దానికి తోడ్పడే కొన్ని కారణాలను గురించి తెలుసుకొన్నాము.

రోగ లక్షణాలు

ఆకలి వేయటంలోని మార్పులు ఈ రోగ లక్షణాలలో ముఖ్యమైనది. ఆకలి మందగించటం కొన్ని నెలల, లేక సంవత్సరాల పాటుగా ఉండవచ్చును. మొట్టమొదటి దశలో ఈ ఆకలిలేమి కొన్ని రోజులు ఉండి కొన్ని రోజులు మామూలుగానూ ఉంటుంది. పోను పోను ఈ లక్షణం తక్కువ వ్యవధిలోనే రావటం, చివరిదశలో ఎల్లవేళలా ఉండటం సహజంగా కనిపిస్తుంది. ఇలా రావటానికి కొందరు మధు పదార్థాల ప్రభావమని, కొందరు వాతావరణ మార్పు అని, కొందరు ఆహారంలో మార్పు వల్ల అని చాలా కారణాలు తెలియ జేస్తారు.

నెప్పి:— నెప్పికీ, పెప్టిక్ అల్సర్‌కూ చాలా దగ్గర సంబంధము ఉంది. కొందరు నెప్పిలని, మరికొందరు ఏదో ఆయాసంగా ఉందని, కొందరు మంటలుగా ఉన్నదని ఈ లక్షణాన్ని వివరిస్తారు. ఈ నెప్పియొక్క ఉధృతంకూడా రోగం ఉన్న కాలపరిమితిని బట్టి ఉంటుంది. మొదట్లో అప్పుడప్పుడూ కొద్దిగా, పోను పోను నిరంతరంగా—ఎక్కువగా ఉంటుంది. ఈ నెప్పి బొడ్డు పైభాగంలోను చాతీలోని ఎముకల గూడు క్రింద, వీపు భాగంలోను తరచూ కనిపిస్తుంది. వీపులో ఎక్కువగా ఉన్నప్పుడు జీర్ణకోశమునకు సంబంధించిన ఇతర భాగములలో ఈ అల్సర్ ప్రభావం సోకటమే.

కొందరిలో ఈ నెప్పి చాతీలో ఉన్నట్లు ఉంటుంది. అందువల్ల తమకు ఏదోహృద్రోగం ఉన్నదని అపోహపడటం సహజం.

ఈ నెప్పి సాధారణంగా, భోజనానికి ముందు ప్రారంభమవుతుంది. కొందరికి ఆహారం తీసుకొన్న తర్వాత కొంతసేపటికి ఈ నెప్పి ప్రారంభమవుతుంది.

కడుపు ఖాళీగా ఉన్నప్పుడూ ఈనెప్పి రావటం సహజం. వేకువజామున ఈనెప్పి తరచూ రావటం ఆ సమయంలో కడుపు ఖాళీగా ఉండటం వలనే.

వాంతులు—సాధారణంగా ఈ రోగం చాలా రోజులుగా ఉన్నప్పుడు, కడుపు భాగం నుంచి, డుయోడినం (చిన్నప్రేవుల మొదటిభాగం) లోనికి పోయే మార్గం ఈఅల్సర్ వలనచిన్నదై ఆహారముపోయే మార్గంలో అవరోధమేర్పడినప్పుడు—రావటం జరుగుతుంది. ఈ వాంతులు వచ్చిన తర్వాత నెప్పి తగ్గినట్లుగా ఉండటం మామూలుగా జరిగే విషయమే!

ఈ వాంతుల వల్ల శరీరానికి కావలసినంత ఆహారం సమకూడక, మనిషి బరువుతగ్గటం, మరబర్తకం, కడుపు పైభాగం ఉబ్బటం, ఆయాసం మొదలైనవి ఏర్పడవచ్చును.

రోగ నిర్ధారణ

వైద్యులు రోగిని జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత, కొన్ని ఇతర పరీక్షల వల్ల రోగ నిర్ధారణ జరుపుతారు. కడుపులోని అల్సరును ఎక్కడ పరిమాణమును నిర్ణయించేటందుకు ఎక్స్. టి. ఎం. అనే పరీక్ష చేయవలసి ఉంటుంది. రబ్బరు గొట్టం (కైల్స్‌ట్యూబ్) ద్వారా కడుపులోని 'రసము' గాస్ట్రిక్‌జ్యూస్‌ను తీసి పరీక్షించటమే. ఈ ఎక్స్.టి.ఎం."

ఆహారమార్గంలో అవరోధము ఏర్పడటాన్ని బట్టి ఈ అల్సర్ ఎక్కడ ఉన్నదీ కనుగొనటానికి, బేరియం—మీల్ — రేలు తీస్తారు. ఈ — రేలు,నిర్ణీత కాలవ్యవధిలో రోగికి బేరియం త్రాగించి తీయాలి. ఈ పెట్టు చేసే ముందు కొన్ని రోజులపాటు కడుపులోని వాయువులు పోయేటందుకు మందులు వాడతారు.

'ఎండోస్కోపీ' అనే పరీక్ష—వైద్యులు కడుపులోనికి ఒక విధమైన గొట్టం పంపించి అక్కడ ఏర్పడిన పుండును ప్రత్యక్షంగా చూడటం అనేది. ఇలా చేయవలసిన అవసరం అంతగా కనుపించదు.

కొందరు రోగులకి —ఈ పుండ్లు నుంచి నెత్తురు కారటం, మరీ ఎక్కువగా ఈ పుండ్లు— ఇతర భాగాలకు వ్యాపించినప్పుడు అక్కడి రక్తనాళములు చిట్లి నెత్తురు వాంతులు లేక మలంలో నెత్తురుపడటం వంటి సమస్యలు రావటం జరుగుతుంది. మొదటి దశలోనే సరి పరీక్ష చేయించుకోవటం వల్ల, రొద్ది మాత్రంగానే ఉన్నా—మలంలో ఈరక్తకణములను కనుగొనవచ్చును. ఈ పరీక్షను— ఆక్కల్ట్ బ్లడ్ టెస్టు" అంటారు దాగివున్న లేక బాహాటంగా కనబడని రక్తమును కనుగొనటం.

ఈ రోగనిదానమును గురించి వచ్చేవారం తెలియచేస్తాను.

—డాక్టర్ కె. వెంకటేశ్వరరావు.

దక్షిణ కొరియా అధ్యక్షుని హత్యకు ఉత్తర కొరియా కుట్ర

సియోల్, ఆగస్టు 18: ఉత్తరకొరియా ప్రదేశాల ప్రకారమే మున్‌సీక్యాంగ్ అనే వ్యక్తి, తుపాకితో దక్షిణ కొరియా అధ్యక్షుడు, శ్రీయుత పతిమణిపై కాల్పులు జరిపినట్లు ఇక్కడ యిచ్చుట ప్రకటించారు. ఈ కాల్పులలో అధ్యక్షుని పతిమణి శ్రీమతి పార్క్ యుంగ్‌హా మరణించారు.

మున్ జపాన్‌నుండి వచ్చాడనీ అతడికి ఉత్తర కొరియా ఏజెంట్లు ఆదేశాలు యిచ్చారనీ సియోల్‌లో ప్రెసిడెన్షియల్ కార్యాలయం నిన్న ప్రకటించింది. అధ్యక్షుడు శ్రీపార్క్ నేషనల్ థియేటర్‌లో గురువారం ప్రసంగిస్తుండగా మున్ మూడు సార్లు తుపాకి కాల్చాడు. అధ్యక్షుడికి గురి తప్పి ఆయన పతిమణికి ఒక తూటా తగలడం చేత ఆవిడ మరణించింది.

సంక్షేమ హాస్టళ్ళ విద్యార్థులకు హెచ్చు డబ్బు: శాసనసభలో సభ్యుల విజ్ఞప్తి

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, ఆగస్టు 18 : సాంఘిక సంక్షేమ వసతిగృహాలలోని విద్యార్థులకు యిచ్చే ఆహారవేతనాల గురించి నిన్న శాసనసభలో చర్చ జరిగింది

శ్రీ వంకాయలనారాయణ (సి.క. చర్చను ప్రారంభిస్తూ, సాంఘిక సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు ఉపకార వేతనాలను డబ్బు రూపంగా కేటాయించాలని కోరారు. హాస్టళ్ల పరిశీలనకు సంఘాన్నివేసి, ఆ సంఘం నివేదిక అందకుండానే ప్రభుత్వం తన విధానంలో ముఖ్యమైన మార్పులు చేసిందని, యిందుల్ల విద్యార్థులు దెబ్బతిన్నారని ఆయన అన్నారు

శ్రీ వెంకటసుబ్బయ్య (ఇండి. మాట్లాడుతూ విద్యార్థులు హాస్టళ్లలో వున్నా లేక బయటనున్నా వారికి రు 80 వంతున యివ్వాలని కోరారు

శ్రీ మూర్తిరాజు (కాం.) : ఇప్పటి విధానం సరికాదు వెనుకబడిన వారికిగాని, యితరులకు గాని న్యాయం చేకూరడం లేదు. హాస్టళ్లను విద్యార్థులే నిర్వహించుకోవాలన్నారు. అవినీతి జరిగేస్తుందో భగవంతునికి తెలియదు. పేదలు నన్ను హాస్టళ్లను ప్రభుత్వం పెట్టి, ప్రైవేటుగా పెట్టడానికి కూడా అనుమతి యివ్వాలి.

మధ్యభోజనంపై వచ్చే డబ్బు అంతా విద్యార్థులకు. పెడ్యార్థులు తెగ కొనుక్కుని పెట్టాలి. ఇప్పుడు ప్రభుత్వంవారి రాజ్యం నడుస్తోంది. మారిస్తేనే అసంతృప్తి జీవులయ్యారా అని శ్రీ వి. శ్రీకృష్ణ ప్రశ్నించగా, మాకు సంతృప్తి కలిగిన నాటి నుంచి మాకు అసంతృప్తి ప్రసక్తియేలేదని శ్రీ మూర్తిరాజు జవాబిచ్చారు. ప్రతిపక్ష సభ్యులు పొందుతున్న సౌకర్యాలను కాంగ్రెస్‌వారికి కూడా కలుగజేయాలి.

శ్రీ కుమారస్వామి ప్రభాకరరావు (కాం.) : విద్యార్థులు తలిదండ్రులపై ఆధారపడకుండా తగిన డబ్బును కేటాయించాలి. హాస్టళ్లను విద్యార్థులకు అప్పగించకుండా ప్రభుత్వమే నిర్వహించాలి.

శ్రీ వోంకర్ మార్క్రిస్టు, : అర్హులయిన వారిలో 30 శాతం మందికి మాత్రమే ఉపకార వేతనాలు అందుతున్నాయి. టెంగుసర్టిఫికేట్లు పొంది, వెనుకబడినవారి సౌకర్యాలను పెంచేవారిని నిరోధించాలి.

శ్రీ ఎం. రామదాస్ (కాం) : హరిజనులు ఒక్క విద్యారంగం మినహాయించి తక్కిన అన్ని రంగాలలోను అన్యాయం జరుగుతోంది. రు80యిస్తామని చెబుతూ, అనేకవేల మంది. ఈ అవకాశంలేకుండా చేస్తోంది. ఈ పద్ధతికి రద్దుచేసి, పాతవిధానాన్ని కొనసాగించాలని అందరికీ సౌకర్యం కలిగించేవిధానాన్ని అమలు చెయ్యాలి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ (రిపబ్లికన్) : షెడ్యూల్డుకులాలవారిని,బలహీనవర్గాలను పైకి తెస్తామని ప్రభుత్వం మాటలు చెప్పడమే గాని క్రియలో వారికి పూర్తి అన్యాయం చేస్తోంది. హాస్టలు పెట్టి విద్యార్థుల నందరినీ చేర్చుకోవాలి.

శ్రీ సి. వి. కె. రావు (ఇండి) : హాస్టళ్ల నిర్వహణ విషయంలో తెచ్చిన మార్పులు మందుగా శాసన సభకు ఎందుకు చెప్పలేదు? హాస్టళ్లలో పరిస్థితులను బాగుచెయ్యాలంటే వాటిని రద్దుచేయడం ఏమిటి? వెనుకబడిన తరగతుల పిల్లలు విద్యావంతులు, చైతన్యవంతులు కావడం ప్రభుత్వానికి యిష్టం లేదు. పాత పద్ధతిని మార్చరాదు.

శ్రీ ఎస్. వెంకటరావు (ఇండి) : ఏప్రిల్‌లో తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా యిప్పుడు ప్రభుత్వం వ్యవహరిస్తోంది. హాస్టళ్ల నిర్వహించుకుంటూనా, విద్యను సాగించడం చాలా కష్టం.

శ్రీ కె. రంగదాస్ (ఎ. పి. పి.డి.) : ప్రభుత్వం చెప్పేమాటకు, చేసే పనులకు చాలా తేడా వుంటోంది.

శ్రీ జె. దామోదరరావు (ఇండి) కూడా మాట్లాడారు.

హాస్టళ్ల విద్యార్థులపట్ల ప్రభుత్వ వైఖరికి నిరసనగా శ్రీ వోంకర్ మార్క్రిస్టు వాకౌట్ చేశారు.

మాడూరి సమస్య

బిళ్ళలవలస బోరింగ్

(10రూ.లుబహుమతిపొందినలేఖ)

మావూరికి ప్రభుత్వం వారు బోరింగ్ వేయించారు. కాని అందులో నీరుపడలేదు.

ఎమ్. కనకేశ్వరరావు, బిళ్లవలస, పరుచూరు పోస్టు, విజయనగరం, విశాఖపట్నం జిల్లా.

ప్రస్తుతానికైనా విభేదాలు మాని సమైక్యంగా వుండండి: బీహార్ కాంగ్రెస్‌వాదులకు ఢిల్లీ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 18 : బీహార్‌లో కాంగ్రెసువాదులంతా కనీసం ప్రస్తుతానికైనా తమ తమ విభేదాలను విస్మరించి, సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాష్ ప్రారంభించిన ఉద్యమాన్ని, పరదలు వ్యాధులు తెచ్చిపెట్టిన దీనపరిస్థితిని సమైక్యంగా ఎదుర్కొనాలని పార్టీ అధిష్ఠానవర్గం విజ్ఞప్తి చేసింది.

బీహార్ ప్రదేశ్ కాంగ్రెసు సంఘం 8 సంవత్సరాల తరువాత నేడు మొదటిసారిగా సమావేశం జరుపుతోంది. ఈ సమావేశంలో పాల్గొనటానికి ఏ. ఐ. సి. సి ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్‌యాదవ్ యిచ్చటకు వస్తున్నారు. బీహారు కాంగ్రెసులో శ్రీ జగ్జీవన రామ్, ఎల్. ఎన్. మిశ్రా, రామ్‌లఖన్‌యాదవుల వర్గాల మధ్యగల విభేదాలను తొలగించటానికి కాంగ్రెసు ప్రధానకార్యదర్శి కృషి చేస్తారు.

బీహార్ శాసన సభను రద్దు చేయాలని కోరుతున్న శ్రీ జయప్రకాశ్‌ను విమర్శించటం గాని, ఆయనను నిరసించటంవలనగాని ప్రయోజనంలేదని కొంతమంది పార్లమెంటు సభ్యులు ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శితో నిన్న జరిపిన సమావేశంలో స్పష్టం చేసినట్టు తెలుస్తున్నది.

విస్తృతయంత్రం జరిగిన కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు సమావేశంలో కూడ బీహారు పరిస్థితిపై చర్చ జరిగింది.

విచిత్ర రాజకీయాలు

కొద్దిరోజులక్రితమే రైల్వేమంత్రి శ్రీ మిశ్రాను బలవర్చేవారు, వ్యతిరేకించేవారు ఒకరిపై ఒకరు బహిరంగంగా విమర్శలు చేసుకున్నారు.

బీహారు రాజకీయాలలో శ్రీ మిశ్రాకు మంచి పలుకుబడివున్నది. ముఖ్యమంత్రి శ్రీ గఫూర్ ఆయనకు ఎదురుతిరిగేటప్పటికీ శ్రీ మిశ్రా అనుచరులు ముఖ్యమంత్రిపై దాడి గాలని పట్టబడుతున్నారు.

ప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కేసరి కూడా యిప్పుడు ముఖ్యమంత్రి శ్రీ గఫూర్ పై దాడిలాలని ప్రచారం చేస్తున్నారు.

ఈ మధ్య బొంబాయివారపత్రిక ఒకటి శ్రీ కేసరిపై చేసిన విమర్శలకు ఆయన ఆగ్రహించెంది అనీ వారపత్రికచేత శ్రీ శ్రీ గఫూర్ విమర్శచేయించారని బహిరంగంగా ప్రకటన చేశారు.

ప్రధానిపై నిరసన

పాట్నాలో శ్రీ కేసరి విలేకరులతో మాట్లాడుతూ బీహార్ రాజకీయాలు అలా అస్తవ్యస్తంగా తయారు కావటానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో సహా కేంద్రకాంగ్రెసు నాయకులందరూ కారణమని విరసించారు.

శ్రీ గఫూర్ పదవీకాలం త్వరలో అంత మవుతుందనీ రాష్ట్రపతి ఎన్నిక జరిగాక ఆయన పైదొలగకతప్పదని శ్రీ మిశ్రా అనుచరులు బహిరంగంగానే ప్రచారం చేస్తున్నారు.

అయితే బీహార్ ముఖ్య మంత్రికి దేశ వ్యవహారాలమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్‌తో సహా పలువురు కేంద్ర నాయకుల అండదండలు పుష్కలంగా చేబుతున్నారు.

కొంతకాలంక్రితం శ్రీ మిశ్రా శ్రీదీక్షిత్‌లు అతిసన్నిహితులుగావుండేవారు, అయితేయిప్పుడు యిద్దరి మధ్య విరోధం వచ్చిందని పార్టీ వర్గాలవారు అంటున్నారు.

సికిందరాబాదు పెరేడ్ గ్రౌండ్స్‌లో స్వాతంత్ర్య దినోత్సవంనాడు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు పై నిక వందనం స్వీకరిస్తూ వుండగా నినాదాలుచేస్తూ ప్రదర్శన జరిపిన విద్యార్థులు

సికిందరాబాదు పెరేడ్ గ్రౌండ్సులో అరెస్టయిన వలంటీర్లు

హైదరాబాద్, ఆగస్టు 18 : మొన్నను సికిందరాబాదు పెరేడ్ గ్రౌండ్సులో అరెస్టు చేయబడిన 35 మంది విద్యార్థి పరిషత్తు వలంటీర్లను ఈనెల 30 వరకు జుడీషియల్ కస్టడీలో వుంచాలని ఉత్తర్వులు జరిగాయి.

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి పోలీసు వందన స్వీకారం పూర్తి కాగానే ఈ వలంటీర్లు పెరేడ్ గ్రౌండ్సులోనికి పరుగులు తీశారు. నినాదాలు చేస్తున్న వీరిని వెంటనే అరెస్టు చేశారు. అధిక ధరలకు వీరీ విధంగా నిరసనతెలియజేశారు.

"అపురూప మైన పాత్ర"

జయంతి సినిమాలో మరపురాని ఆధ్యాయాన్ని సృష్టించేఅపురూపమైనపాత్రను దర్శకులూ నిజయనిర్మల యిచ్చి, తన టేస్ట్‌ను ప్రదర్శించి, మంచి నిర్ణయాన్ని తీసుకున్నందుకు మనసారా అభినందిస్తున్నాను.

"దేవదాసు" చిత్రంలో చంద్రముఖి పాత్రకు వున్న విశిష్టత అందరికీ తెలిసినదే. ఆ పాత్ర పోషణకు హేమమాలినియా, వహీదారెహమానా, సరోజాదేవియా అని తర్జన భర్జనలు జరిగిన విషయం కూడా అందరికీ విదితమే. అట్టి మహత్తరమయిన వేషం జయంతికి లభించడం విశేషమే. ఎందుకంటే ఆ పాత్రకు వలసిన వయస్సు, సొంపు, నిండుదనం, విగ్రహం జయంతిలో ఉన్నాయి.

ఇది నిశిత సమయం పాట విన్నప్పుడు అరవై శాతం నమ్మకం కుదిరింది. చంద్రముఖి జయంతి అన్న తరువాత 70 శాతం నమ్మకం ఏర్పడింది. దేవదాసుగా కృష్ణ బ్రహ్మాండంగా చెయ్యడానికి శపథం చేశారు. విజయనిర్మల దర్శకత్వం సుపర్బ్‌గా ఉంటుంది.

ఈ చంద్రముఖి అనాటి చంద్రముఖి కన్నా మిన్నగా చెయ్యగల ప్రతిభ గలదన్న నిజాన్ని ఎవరూ కాదనలేరు. జయంతికి జయమగుగాక!

చిత్ర సమీక్ష

36 ఘంటె

అద్యంతం ప్రేక్షకులకు ముందు ఏమి జరుగుతుందోనన్నఉత్కంఠనుకలుగజేస్తూ ఉన్నత ప్రమాణాలతో రూపొందించబడిన ఈ చిత్రం క్రైమ్ చిత్రాభిమానుల ప్రశంసను తప్పక పొందగలుతుంది.

అర్ధరాత్రి వేళ బ్యాంకు దోపిడీ చేసి, పోలీసులు తమను వెంటాడితే ఒక భవనంలో చొరబడితారు ముగ్గురు దోపిడీ దొంగలు. అది ఒక పత్రికా సంపాదకుని ఇల్లు. అమాయకులైన ఆ కుటుంబ సభ్యులే ఈ దొంగలకు చిక్కుకుని, తమ ఇంటి తామే నిర్బంధితులవుతారు. ఈ దోపిడీ గాండ్రు ధర్మరాజు భయంకరుడితో అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని ఉంటారు. ఈ దొంగలు సమాచారం ఎలా అందినదీ, ఆ భవనంలోని కుటుంబ సభ్యులు తమకు ప్రాణభయం కలుగకుండా దోపిడీ పూటా వారి నుంచి ఎలా తప్పించుకున్నదీ దాన్ని సరాళ నిర్వివేసు చిత్రీకరణ ప్రేక్షకులకు ఎంతో ఉద్వేగాన్ని కలుగజేస్తుంది.

టి. టల్. థిలక్ బ్రదర్సు ఈ చిత్రంలో రాజుసూర్, మాలాసిన్హా, సునీల్‌దత్, రంజిత్, దీపక్ పరుగు ప్రేక్షకులను లక్షట్టుకొంటుంది. సునీల్‌దత్, నిజయఅరోరా, రమేష్‌దేవ్, మాస్టర్ అలంకార్ ప్రభృతులు ఇతర పాత్రలో కనిపిస్తారు. దర్శకనిర్మాత రాజనిక్. సంగీతం : సువర్ణచక్రవర్తి. ఈ రవ్‌వుమన్‌కంగ్ చిత్రం వెర్లైటీ పిక్చర్స్ ద్వారా ఆంధ్రలో విడుదలయింది.

—గాంధి

దినఫలం

19-8 1974 సోమవారం

శక సం 1896 శ్రావణమాసం 28

★ మేషం:— విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణించగలదు. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి.

★ వృషభం:— మీ కార్యక్రమాలు అడాపుడిగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం లభించగలదు.

★ మిథునం:— అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు జాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు.

★ కర్కాటకం:— ఆర్థిక వ్యవహారాలు జాగుంటాయి. ప్రయోజనం గల వ్యక్తులను కలుసుకుంటారు.

★ సింహం:—వృత్తి వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది.

★ కన్య:— మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. ఉద్యోగంలో శ్రమ కలుగుతుంది. ఆరోగ్యం బాగుండదు.

★ తుల:— రావలసిన డబ్బు అందుతుంది. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి.

★ వృశ్చికం:— అన్ని వ్యవహారాల్లోను గౌరవం బాగుంటుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి.

★ ధనుస్సు:— వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. అనుకూల వార్తలను వింటారు. ఆరోగ్యం బాగుంటుంది.

★ మకరం:— లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. మీ కార్యక్రమాలకు ఆటంకాలు వస్తాయి.

★ కుంభం:— ప్రయత్నించిన ప్రతి పనీ సులువుగా నెరవేరుతాయి. మీ ఆలోచనలు ఫలిస్తాయి.

మీనం:— వృత్తిలో సాటివారి పోటీ పెరుగుతుంది. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది.

—మహేష్

గంటల పంచాంగం

శ్రీఆనందనామసం. అధిక భాద్రపద శు.విదియ

1974 వ సం. ఆగస్టు 19 సోమవారం

సోమ : శు. విదియ : సా. 5.12, పుబ్బ : సా. 5.17, వర్జ్యం : రా. 11.48 మొదలు 1.15 వరకు.

1974 వ సం ఆగస్టు 20 మంగళవారం

మంగ : శుద్ధ తదియ : సా. 2.06 ఉత్తర : సా. 3.01. వర్జ్యం : రా. 10.50 మొదలు 12.19 వరకు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

లోయర్ సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము

టెండరు నోటీసు

Proceedings No. CE (C) / SE (D & P) / E 1 : A 7 / F 20 B(T)/ II / 615 / 74 Dt. 6—8—74.

లోయర్ సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీముకు సంబంధించిన ఈ క్రింద తెలియపరచిన పనులకు, ఆంధ్రప్రదేశ్ ప్రజా పనుల శాఖలో మొదటి తరగతి కంట్రాక్టరుగా నమోదయినటువంటి మరియు ఇతర శాఖలలో రిజిస్టరై ఉన్నటువంటి, మాసనరి డామ్స్ నిర్మాణములో అనుభవంగల కంట్రాక్టర్లనుండి మరియు పరంలమండి సీలువేసిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ (డిజైన్స్ అండ్ ప్లానింగ్) విద్యుత్ సౌధ, హైదరాబాద్—500049, ఆంధ్రప్రదేశ్‌వారికి 10—9—1974తేది మ. 2గంటలలోగా అందునట్లు కోరబడుచున్నవి.

పనిపేరు	పని మనూరు విలువ	ధరావతు	సేల్స్‌టాక్స్‌లో చేర్చి టెండరు షెడ్యూలుఖరీదు	కాంట్రాక్టు కాల పరిమితి	కాంట్రాక్టు విధానము
1	2	3	4	5	6
అలిమేరువాగు పిక్‌అప్ డామ్ బ్లాకులు 1వ నుండి 9 వరకు నిర్మాణము.	35.84 లక్షలు	ఈ క్రింది6వ పేరాలోనూచించిన విధంగా	61.80	8 నెలలు	లమ్‌సమ్

టెండర్లు 10—9—74 సా. 3 గంటలకు హాజరైన టెండరర్లు లేక వారి అనుమతి పొందిన వారి ప్రతినిధుల సమక్షములో తెరువబడును.

ఆసక్తిగల టెండరర్లు నిర్ణీత టెండరు స్పెసిఫికేషన్లకు చీఫ్ ఇంజినీర్, (సివిల్) ఎపిఎస్ఇ బోర్డు, విద్యుత్ సౌధ, హైదరాబాద్—500049, ఆంధ్రప్రదేశ్ వారి నుండి అన్ని పని రోజులలోనూ తేది 16—8—74 నుండి 4—9—74 వరకు పొందవచ్చును.

రా వ లె ను

మేము సరుకులేయు అత్యుత్తమైన బ్యూరాలు ప్రతి వ్యాపార కేంద్రములలోనూ స్టాకిస్టులు కావలెను. వివరములకు :—
శ్రీ సుబ్బలక్ష్మి బ్యూరో ఏజెన్సీస్
10 278, బజార్ స్ట్రీట్
తాడేపల్లి 515411, అనంతపురంజిల్లా(ఎపి)

ఎక్ సెజ్ పేలము అమ్మకములు

1974—75 భూరా సంవత్సరము. ఆదివారం తేది 1—10—74 నుండి 30—9—75) వరకు చిత్తూరు జిల్లాకు చెందిన సారా మరియు కల్లు దుకాణములకు చిత్తూరు జిల్లా కలెక్టరు సమావేశం హాలునందు తేది 22—8—74 నుండి 2—9—74 వరకు బహిరంగ వేలములో నిర్వహింపబడును. ఎందున సంబంధించిన వివరములకు చిత్తూరు ఎక్సైజు సర్—ఇన్‌స్పెక్టర్స్ లేదా ఎక్సైజు స్కూల్ ఇన్‌స్పెక్టర్స్ లేక ఎక్సైజు సూపరింటెండెంట్ దాన్ని సంప్రదించవలెను.

వి. ఉమామహేశ్వరరావు
ఎక్సైజు సూపరింటెండెంట్, చిత్తూరు

రామకృష్ణా జూనియర్ కాలేజి,
అల్లూరు, నెల్లూరు జిల్లా

ఫిజికల్ సైన్సెస్‌నందు జూనియర్ లెక్చరర్ మరియు బయోలాజికల్ సైన్సులందు జూనియర్ లెక్చరర్ ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

అర్హతలు :

ఫిజికల్ సైన్సెస్ : ఫిజిక్స్ లేక కెమిస్ట్రీ యందు (50% కు తక్కువ కాని) మొదట లేక రెండవ తరగతి ఎం.ఎస్.సి.

బయోలాజికల్ సైన్సెస్ : అలాటి లేక బాటనీ, యందు (50%కు తక్కువ కాని) మొదట లేక రెండవ తరగతి ఎం.ఎస్.సి.

వేతనం ప్రభుత్వము వారి స్కేలు ప్రకారము చెల్లించబడును. పూర్తి వివరములు తెలుపుచూ తేది 26—8—1974 నాడు లేక అంతకు ముందుగా కరస్పాండెంటువారికి చేరునట్లు దరఖాస్తు చేయ గోరదగినది.

కరస్పాండెంటు.
రామకృష్ణా జూనియర్ కాలేజి.
అల్లూరు, నెల్లూరు జిల్లా.

ప్రఖ్యాత చర్మవ్యాధి నివారణ నిపుణులు
Dr. C. పుహశేంది
M.A., B.T., R.I.M.P.,
19 8—74న
ఉడిపి శ్రీకృష్ణభవన్
స్టేషన్‌రోడ్, గుంటూరులోనూ
20-8-74న
రత్నం లాడ్జింగ్
గాంధి చౌక్, తెనాలిలోనూ
బసచేయుచున్నారు
బాల్ల నొ. చర్మ వ్యాధులూ, లక్షణ, భగందరము, బో ధి కా లు, పాయిపు నొ. దుష్టకాలపు వ్రణములూ సంపూర్ణ నివారణకై సంప్రదించండి.

ది అనంతపురం శ్రీ వానపాంబ ఎగ్జిబిషన్ ఫండు లిమిటెడ్
శ్రీ కళ్యాణ వరమోత్సవ దేవాలయము, గాంధి బజారు, అనంతపురం.
షేరుహోల్డర్లకు నోటీసు
పై పేరిట షేరు హోల్డర్లకు కంపెనీ చట్టము సెక్షన్ 257 నెంబరు తెలియజేయడమనగా 26—8—1974 వ తేదిన, పై సంస్థ సమావేశం ఉదయము 10 గంటలకు 3 డైరెక్టర్లని ఎన్నుకొనుటకుగాను ఈ క్రింద పరిపరచినట్లూ — వినోదనుల చట్టము మేరకు కానూనులు అయినవి.
1. శ్రీ ఆళ్లిగడ్డ సుబ్బయ్య శెట్టి,
2. శ్రీ కానూ శెట్టి చిన్నయ్య, యస్ శెట్టి,
3. శ్రీ దూపకుంట్ల సుబ్బయ్య శెట్టి.
వంకదారి శ్రీనివాసులు శెట్టి,
సెక్రటరీ
అనంతపురం, 14—8—74.

రాష్ట్రపతి ఎన్నికకు 90 శాతం ఓట్లు పోలు

న్యూఢిల్లీ, ఆగస్టు 18 : భారత అయిదవ రాష్ట్రపతిని ఎన్నుకోడానికి నిన్న భారత రాజధాని నగరంలోను, వివిధ రాష్ట్రాల రాజధాని నగరాలలోను జరిగిన పోలింగ్‌లో ఎలక్టొరల్ కాలేజీ లోని వోటర్లలో 90 శాతంమందికిపైగా తమ వోటింగ్ హక్కును వినియోగించుకున్నారు. ఈ పోలింగ్ నిన్న ఉదయం 10గంటలకు ప్రారంభమయి సాయంత్రం అయిదుగంటలకు ముగిసింది.

పార్లమెంటు సభ్యులు రాష్ట్ర శాసన సభల సభ్యులు కలసి యీ వోటింగ్‌లో పాల్గొన్నారు. రాష్ట్రపతి పదవికి కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ ఫఖ్రుద్దీన్ అలీఅహ్మద్, ప్రతిపక్షాల అభ్యర్థిగా శ్రీ త్రిదిబ్‌కుమార్ చౌధురి పోటీ జరుగుతోంది.

కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు మాజీ న్యాయమంత్రి శ్రీ ఫఖ్రుద్దీన్ అలీఅహ్మద్ నిజాయితీ కాంగ్రెసు సభ్యులు ఆసరాపడుతూ విశ్వాసంతో వున్నారు. ఆయనప్రత్యర్థి శ్రీ అహ్మదేసు అత్యధికమయిన మెజారిటీతో గెలిచి ఢిల్లీలో ఆ సంగతి ప్రభావాన్ని చూపించాలన్న నిబంధనలతో వారు కృషి చేయడం కన్పించింది. అదే విధంగా తమ అభ్యర్థికి సవే వోట్లు నామమాత్రమయిన స్థాయిని మించి వుండేటట్లు చూడాలని ప్రతిపక్షాలు కూడా పట్టుదలతోవున్నాయి.

ఎలక్టొరల్ కాలేజీ లో పార్లమెంటు ఉభయ సభలు చెందిన 744మంది సభ్యులు, వివిధ రాష్ట్రాల శాసన సభలకు చెందిన 3415 మంది సభ్యులు వోటర్లుగా వున్నారు.

ఢిల్లీ కేంద్రాలలోను పోలింగ్ మొదలై నుంచి మధ్యాహ్నంగా సాగినట్లు వార్తలు అందాయి. మాజీ రక్షణ మంత్రి శ్రీ వి.కె. కృష్ణమేనన్ వోటింగ్‌కు హాజరుకాలేదు. తిరువేంద్రంలో మార్క్సిస్టు ఎం. పి. శ్రీ ఎ. కె. గోపాలన్ తన సాంత ఫ్లాట్‌లోనుంచి తాను పోలింగ్ కేంద్రానికి వచ్చి వోటు చేసి వెళ్ళారు. సిమ్లాలో దివ్యాంగులయిన సభ్యులు పోలింగ్ కేంద్రాలకు వచ్చి వోటు చేసి వెళ్ళారు.

పార్లమెంటులోని 744 మంది సభ్యులలో 90 శాతం మంది తమ వోటింగ్ హక్కును వినియోగించుకున్నారు. రాష్ట్రాల రాజధాని నగరాలలో వోటు చేయడానికి 34 మంది ఎం. పి.లు అనుమతి అభించింది. తమ పార్టీ ఎం. పి.లు సూటికి మూడొంతుల వోటింగ్‌లో పాల్గొన్నారని కాంగ్రెసు పార్టీ వారు పేర్కొన్నారు. శ్రీ ఫఖ్రుద్దీన్‌అలీఅహ్మద్ విజయం నిస్సందేహమని వారు చెబుతున్నారు.

ఎలక్షన్ల అభ్యర్థి అయిన శ్రీ త్రిదిబ్ కుమార్ చౌధురి ఏమిటి కాంగ్రెసేతర పక్షాలు పూర్తి మద్దతు లభించినదని నొక్కి చెప్పారు. ఏడుగురు సి.పి.ఐ. సభ్యులు పోలింగులో పాల్గొనలేదు.

శ్రీ ప్రఫుల్లచంద్ర మల్లిక్ (ప్రగతి పార్టీ), ఘనశ్యామ్‌హెంబ్రం(జార్ఖండ్)లు కూడా వోటు చేయలేదు. బ్యాలెట్ పెట్టె నేడు విమానంలో ఢిల్లీ తీసుకువెడతారు.

రాష్ట్రాలలో పోలింగ్ తీరు

హైదరాబాదు, ఆగస్టు 18 : హైదరాబాద్ నుంచి ఆంధ్రపత్రిక ప్రతినిధి యిలా తెలియ చేస్తున్నారు : రాష్ట్రపతి ఎన్నికకు పోలింగ్ నిన్నయిక్కడ లెజిస్లేచర్ పార్టీహాలులో జరిగింది. 275 మంది శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యుడు రాజారాపేశ్వరరావు వోటు చేశారు. ఎనిమిదిమంది మిత్రవాద కమ్యూనిస్టు సభ్యులు, ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ చంద్ర చూడామణి వోటుచేయలేదు.

అ స్సా ం

గౌహతి: 114 మంది శాసనసభ్యులకు 105 మంది నిన్న వోటు చేశారు. కాంగ్రెస్ ఎం.పి. నిహార్‌రంజను లస్కార్ ఇక్కడే వోటు చేశారు. మొత్తం 95 మంది కాంగ్రెసు సభ్యులలో 92 మంది వోట్లు చేశారు. అస్సాం శాసనసభాపతి ఢిల్లీలో ఉన్నందున అక్కడే వోటు చేశారు.

ప్రతిపక్షానికి చెందిన 19 మంది సభ్యులలో 13 మంది వోట్లు చేశారు. ముగ్గురు సి.పి.ఐ. సభ్యులు, ఇద్దరు ఇండిపెండెంట్‌లు వోట్లు వేయలేదు.

పార్టీల బలాబలాలు : కాంగ్రెసు 95, సోషలిస్టు 4, సి.పి.ఐ. 3, స్వతంత్ర 1. పీపుల్స్ డెమోక్రాటిక్ పార్టీ 3, ఇండిపెండెంట్లు 6, ఇతరులు 2.

పశ్చిమ బెంగాల్

కలకత్తా : పశ్చిమబెంగాలులోని మొత్తం 280 మంది శాసనసభ్యులలోను 226 మంది నిన్న వోటు వేశారు.

మధ్యప్రదేశ్‌కు చెందిన ఎం.పి. రామనాథ్‌గోయెంకా ఇక్కడ వోటు చేశారు.

216 మంది కాంగ్రెసు సభ్యులలోను ముగ్గురు వోటు చేయలేదు. వీరిలో ఆహార శాఖ మంత్రి పి.కె. ఘోష్ ఒకరు. ఈయన లండన్‌లో చికిత్స పొందుతున్నారు. మరి ఇద్దరు సభ్యులు విద్దపూర్ జిల్లాలో తుఫాను వల్ల రాలేకపోయారు.

వోట్లు వేయని ప్రతిపక్షాల సభ్యులు : సి.పి.ఐ.—36, మార్క్సిస్టు 13, వర్కర్సు పార్టీ 1, ఎస్. యు. సి. 1.

ఒక ముస్లింలీగ్ సభ్యుడు వోటు చేశారు.

రా జ స్థా న్

జైపూర్ : రాజస్థాన్‌లో 184 మంది శాసనసభ్యులలోను 177 మంది వోట్లు వేశారు.

అయిదుగురు సి.పి.ఐ. సభ్యులు వోటు చేయలేదు. బ్యాలెట్ పెట్టెను నిన్న ఢిల్లీకి తీసుకువెళ్లారు.

క ర్నా ట క

బెంగళూరు : కర్నాటకలో శాసనసభ్యుల సంఖ్య 214. వీరిలో 210 మంది వోటు చేశారు.

నలుగురు ఎం.పి. లు కూడా ఇక్కడే వోటు చేశారు. ముగ్గురు సి.పి.ఐ. సభ్యులు వోట్లు వేయలేదు.

త మి ళ నా డు

మద్రాసు, ఆగస్టు 18 : తమిళనాడులోని 234 మంది శాసన సభ్యులలోను 214 మంది నిన్న వోట్లు వేశారు.

ఎనిమిదిమంది ఎమ్.పి.లు కూడా ఇక్కడే వోటు చేశారు. వీరిలో అంధ్రకు చెందిన శ్రీ అంబటిరాయుడుమంతి కూడా వున్నారు.

20 మంది శాసన సభ్యులు వోటు చేయలేదు. వీరిలో ఆరుగురుముస్లింలీగు సభ్యులు, అయిదుగురు సి. పి. ఐ. సభ్యులు వున్నారు.

ముగ్గురు ఎమ్.పి.లు శ్రీ కళ్యాణసుందరం సి. పి. ఐ., అబ్దుల్‌సమద్, క్వాజామొహిదీన్ ముస్లింలీగ్ వోటు చేయలేదు.

మద్రాసులో వోటు చేసిన ఎమ్. పి.లు కె.మాతాయారేవర్, ఎమ్. డి. సోమసుందరం అన్నా డి. ఎమ్. కె., ఇ. ఆర్. కృష్ణన్, ఎమ్. ఎమ్. శివస్వామి డి. ఎమ్. కె., ఎమ్. కరుణానిధి, పళంపురిజాన్, ఎమ్. ఎమ్. రాజేంద్రన్ డి. ఎమ్. కె. రాజ్యసభ.

ఎనిమిదిమంది డి. ఎమ్. కె. శాసనసభ్యులు ఒక పార్వర్డుబ్లాక్ సభ్యుడు వోట్లు వేయ లేదు.

మ హా రా ష్ట్ర

బొంబాయి, ఆగస్టు 18 : రాష్ట్రపతి పదవికి జరిగిన ఎన్నికలలో 269 మంది శాసన సభ్యులలోను ఏడుగురు మినహా మిగతా వారంతా వోటుచేశారు. మధ్యప్రదేశ్‌కు చెందిన ఇద్దరు ఎమ్.పి.లు కూడా ఇక్కడ వోటు చేశారు. పోలింగ్ గడువు పూర్తి కావడానికి అరగంటముందు చివర వోటు పడింది.

తాను భాభీబ్యాంట్ పేరిట పోలింగు సూపర్వైజరు నేనేవ్యవహరిస్తానని సి. పి. ఐ. సభ్యుడు శ్రీ పి. బి. కాదు పత్రికలవారితో చెప్పారు. మహారాష్ట్ర సి. పి.ఐ. సభ్యుడు కూడా ఇలాగే చేశారు.

మొత్తం 221 మంది కాంగ్రెసు ఎమ్. ఎల్. ఎ.లు వోట్లు చేశారు.

కాంగ్రెసు ఎమ్. పి. శ్రీ రాజా కులకర్ణి, జనసంఘం ఎమ్.పి.లు మాధవరావుసింధియా, పాకుంచంద్‌కవ్వాయ్‌లు బొంబాయిలో వోటు చేశారు.

ఇద్దరుముస్లింలీగ్ సభ్యుల వోటింగులో పాల్గొనలేదు. అయిదుగురు ఇండిపెండెంట్ శాసనసభ్యులుకూడా వోటింగులో పాల్గొన లేదు. వీరిలో ఇద్దరు కాంగ్రెసు నుంచి బయటకు వచ్చినవారు.

27 మంది ఎమ్. ఎల్.ఎ.లు శ్రీ చౌధురికి వోటు చేశారని ఆయన ప్రతినిధి శ్రీ బి. పి. ప్రభాకర్ చెప్పారు. అయిదుగురు జనసంఘం సభ్యులు, ఒక ఇండిపెండెంట్‌సభ్యుడు కూడా శ్రీ చౌధురికి వోటు చేశారని చెప్పారు.

మ ధ్య ప్ర దే శ్

భోపాల్, ఆగస్టు 18 : మధ్యప్రదేశ్‌లోని మొత్తం 279 మంది శాసనసభ్యులు నిన్న వోట్లు వేశారు.

231 మంది కాంగ్రెసు సభ్యులలో 226 మంది పోలింగ్ ముగియడానికి రెండు గంటలముందే వోటువేయడం పూర్తిచేశారు. అయిదుగురు కాంగ్రెసు సభ్యులు వోటువేయ లేక పోయారు. వీరిలో నలుగురు వ్యాధిగ్రస్తులు. మరో సభ్యుడు విదేశాలలో వున్నారు.

సి. పి. ఐ. సభ్యులు అయిదుగురు వోటు చేయలేదు.

కే ర ళ

త్రివేంద్రం, ఆగస్టు 18 : కేరళలో 32 మంది మినహా మిగతా శాసన సభ్యులంతా పోలింగ్‌లో పాల్గొన్నారు. నలుగురు ఎమ్. పి.లు కూడా ఇక్కడే వోటువేశారు.

కేరళ శాసనసభలో 134 మంది సభ్యులు వున్నారు. సి. పి. ఐ.కి చెందిన 16 మంది, ముస్లింలీగ్‌కు చెందిన 12మంది సభ్యులు, కేరళ కాంగ్రెసు మాజీసభ్యుడు ఇ. జాన్‌జాకబ్, అత్తింగల్ గోపాలపిళ్లై (నేషనల్ పి. ఎమ్. పి.) వోట్లు వేయలేదు. పి. పి. జార్జి (కాంగ్రెసు) అమెరికా వెళ్ళారు. ఒకే ఒక నామినేటెడ్ సభ్యునికి వోటింగుహక్కులేదు.

మార్క్సిస్టుపార్టి నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ వైద్యుని సహాయంతో వచ్చి వోటు చేశారు. ఈయనమెడికల్ కాలేజీలో చికిత్స పొందుతున్నారు.

మార్క్సిస్టు ఎమ్.పి.లు ఎమ్. కె.కృష్ణన్, పి. కె. మంజుదన్, కాంగ్రెసు ఎమ్. పి. పి. ఎమ్. స్టాఫెలు కూడా ఇక్కడే వోటు చేశారు.

మొట్టమొదట మార్క్సిస్టు సభ్యుడు శ్రీ వర్కిపినాయర్, చిట్టబివరకు రెవెన్యూ మంత్రి నేబిబాబ్ అల్. ఎమ్. ఏ. వోటు చేశారు.

శ్రీ చౌధురికి కేరళలో నిమ్నపోట్లు వస్తాయి. 32 మంది సభ్యులలోమార్క్సిస్టు పార్టీ, 12 మంది గల కేరళ కాంగ్రెసు, నీడ్ గురు సభ్యులుగల సోషలిస్టుపార్టీ, ఇద్దరు కేరళ సోషలిస్టుపార్టీ, ఇద్దరు కర్షకులోజిరాలి పార్టీ, ముగ్గురు సంస్థా కాంగ్రెసు సభ్యులు, లాంగురులాల్. ఎమ్. సి. సభ్యులు శ్రీ చౌధురికి వోటు చేయగలరని తోస్తున్నది.

ఇద్దరు ఇండిపెండెంట్లు కూడా వోటు చేశారు.

పి. ఎమ్. ఏ. (బాలకృష్ణపిళ్లై) కి చెందిన ఇద్దరు సభ్యులకు వోటింగు స్లిప్పు ఇవ్వబడింది ఆ పార్టీ రాష్ట్రకమిటీ ప్రకటించింది.

ఒ రి స్సా

భువనేశ్వర్: ఒరిస్సాలోని147మంది శాసన సభ్యులలోను 138మంది నిన్న రాష్ట్రపతి ఎన్నికలలో వోట్లు వేశారు. తొమ్మిదిమంది సభ్యులు శ్రీ జగన్నాథరావు కూడా ఇక్కడే వోటు చేశారు. ఏడుగురు సి.పి.ఐ. సభ్యులు పోలింగులో పాల్గొనలేదు.

శ్రీ ప్రఫుల్లచంద్ర మల్లిక్ (ప్రగతి పార్టీ), ఘనశ్యామ్‌హెంబ్రం(జార్ఖండ్)లు కూడా వోటు చేయలేదు. బ్యాలెట్ పెట్టె నేడు విమానంలో ఢిల్లీ తీసుకువెడతారు.

గు జ రా త్

గాంధినగర్: ఇక్కడ పోలింగ్ సాయంత్రం నాలుగు గంటలకు ముగిసింది.

168 మంది సభ్యులు గల శాసనసభ రద్దు చేయబడినందున లోకసభ, రాజ్యసభ సభ్యులు మాత్రమే వోట్లు వేశారు. ఎనిమిది రాజ్యసభ, ఒక లోకసభ స్థానం ఖాళీగా ఉన్నవి.

ప ం జా బ్

చండీఘర్ : పంజాబ్‌లో 12 మంది మినహా మిగతా శాసనసభ్యులంతా వోట్లు వేశారు.

పృథ్వీసింగ్‌ఆజాద్ (కాంగ్రెస్) విదేశాలలో ఉన్నందు వోటు చేయలేదు. తారా సింగ్ నివ్వా (అకాలి) అస్వస్థుడైనందున వోటు చేయలేదు. తమ పార్టీ ఆదేశానుసారం పదిమంది సి.పి.ఐ. సభ్యులు పోలింగుకు రాలేదు.

రాష్ట్ర శాసనసభలో సీట్లసంఖ్య 104. కాంగ్రెసు సభ్యులు 66 మంది ఉన్నారు. అకాలీదళ్‌కు 25 సీట్లు ఉన్నవి. మొదట వోటు చేసినవారిలో ముఖ్యమంత్రి జైల్ సింగ్, ప్రతిపక్ష నాయకుడు ప్రకాశ్‌సింగ్ బాదల్‌లు ఉన్నారు.

ఉ త్త ర ప్ర దే శ్

లక్నో : ఉత్తరప్రదేశ్ విధాన సభలో 425 మంది సభ్యులు ఉన్నారు. వీరిలో 402 మంది నిన్న వోటు చేశారు. 16 మంది సి.పి.ఐ. సభ్యులు పోలింగును బహిష్కరించారు.

ఒక అధికార కాంగ్రెసు సభ్యుడు, ఒక బి.కె.డి. సభ్యుడు, ఒక శెషిత్ సమాజ్ దల్ సభ్యుడు, ముస్లింలీగ్ సభ్యులు వోటింగులో పాల్గొనలేదు.

ముఖ్యమంత్రి శ్రీ బహుగుణ మొదటగా వోటు చేశారు. కాంగ్రెసు సభ్యులంతా వచ్చి వోటు చేసే వరకు ఆయన పోలింగ్ కేంద్రం వద్దనే కూర్చున్నారు.

బ్యాలెట్ పత్రాలను ఇంగ్లీషులో మాత్రమే ముద్రించారని ఒక కాంగ్రెసు సభ్యుడు భగవతీప్రసాద్‌వర్మ ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేశారు. ఈ పత్రాలు ఢిల్లీలోని ఎన్నికల సంఘంవారు పంపారని ముఖ్యమంత్రి చెప్పారు.

జైలులలో ఉన్న ఇద్దరు జనసంఘం సభ్యులను వారులో ఇక్కడకు తీసుకురాగా వారు తమ వోట్లు వేశారు. కాంగ్రెసు బలం 216. వీరిలో 214 మంది లక్నోలోను, ఒకరు ఢిల్లీలోను వోటు చేశారు.

కా శ్మీ ర్

శ్రీనగర్ : జమ్మూ, కాశ్మీర్‌లో మొత్తం శాసనసభ్యుల సంఖ్య 75. వీరిలో 68 మంది వోటు చేశారు. ప్రతిపక్షమైన జమాల్—ఇ—ఇస్లామికి చెందిన అయిదుగురు సభ్యులు పోలింగును బహిష్కరించారు. రెండు సీట్లు ఖాళీగా ఉన్నవి. కాంగ్రెసుకు 60 స్థానాలు ఉన్నవి.

రాష్ట్రం నుంచి విదేశాలకు పిల్లల 'ఎగుమతి': శాసన సభలో ప్రశ్నల వర్షం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 18 : ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పిల్లలను దత్తత స్వీకారం పేరిట అమెరికకు తీసుకుపోవడంపై నిన్న రాష్ట్ర శాసనమండలిలో శ్రీ ఎల్. ఎస్. రాజు ప్రభృతులు అడిగిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు మధ్యతరహా నీటిపనరుల మంత్రి శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు సమాధానమిచ్చినప్పుడు సభ్యులు ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించారు.

ముగ్గురు పిల్లలను తాను దత్తత తీసుకుని తాను వెళ్లేటప్పుడు వారిని అమెరికాకు తీసుకు పోదలిచానంటూ కుమారి ఎస్తర్ వెంబ్ అనే ఆమె వరంగల్ జిల్లా కోర్టులో దిక్కులేక్ దరఖాస్తు దాఖలు చేశారని మంత్రి చెప్పారు.

ఇది ఆ పిల్లల తలిదండ్రులు లేదా సంరక్షకులను, అనేకు సంబంధించిన విషయం గనుక ప్రభుత్వానికి బాధ్యత లేదని మంత్రి అంటూ శ్రీయుతులు ఎల్. ఎస్. రాజు, జూపూడి యజ్ఞనారాయణ, ఎ.పి. రాఘవాచారి నిలదీసి తెల్సుకోగా, మన రాష్ట్రానికి చెందిన పిల్లలను దురుద్దేశ్యాలతో విదేశాలకు తీసుకు పోతూ ఉంటే ప్రభుత్వం ఎలా చూరు కొంటూందని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇలాంటి నిషేధాజ్ఞను తేలికగా ఎందుకు తీసుకుంటూందో అర్థం కావడం లేదని వారు అన్నారు.

ఈ విషయం విచారిస్తామని మంత్రి అన్నారు అంగీకరించారు.

తెనాలి రాజులా అన్నపరుపులంకలో ఆంపోటి కోటయ్య అనే వ్యక్తి ఇంట్లో బలిసి దోపిడీకి రాష్ట్ర సి. బి. సి.ఐ.డి. దొంగతనం జరిగిందని ప్రతిపక్ష సభ్యులు కోరినప్పుడు సభలో ఆవేశాలు నెమ్మరిల్లాయి.

బంకుమూరు శ్రీ జాఫూడి యజ్ఞనారాయణ ప్రభుత్వం ప్రధాన ప్రశ్నను శ్రీ కృష్ణమూర్తి నాయుడు ఒకాదిన్నూ, రోజికి చేసు దర్యాప్తులో ఉన్నదని మంత్రి చెప్పారు.

ఈ విషయంలో నిజాలు బయటపడ్డ చర్య తీసుకోలేదని శ్రీ జాఫూడి యజ్ఞనారాయణ అన్నారు. ఈ చేసిన పూర్తి పోలీసు ఇన్‌స్పెక్టర్ ఒక సర్కిలో చేసిన పని చేసినందుకు 100 మంది మహిళల సహా మొత్తం 200 మంది అరెస్టు అయినారు. కేసులు తిరిగి దర్యాప్తు జరుపవలసినదిగా ఆదేశిస్తానని మంత్రి వాగ్దానం చేశారు. నేరస్తులయిన అధికారులపై తగు చర్య తీసుకొనబడుతుందని కూడా ఆయన హామీ యిచ్చారు.

——:o:——

గుంటూరు—బందరు ఎక్స్‌ప్రెస్‌లో దోపిడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 18 : గుంటూరు—మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్‌లో ఆగస్టు 15వ తేదీ దోపిడీ జరిగింది.

రైలు ఉప్పలూరు స్టేషన్ దాటిన తర్వాత 25 సంవత్సరాల వయసు స్త్రీగల ఒక యువకుడు మొదటి తరగతి పెట్టెలో ఎక్కాడు. ఆ పెట్టెలోవున్న శ్రీమతి డి.రాజు అనేఆమెను తన బెర్త్‌లో సీటుకు కట్టివేసి, ఆమె హాండ్‌బాగ్‌లోవున్న డబ్బును, వంటిమీదవున్న నగలను—వీటి మొత్తంవిలువ 6100 రూపాయలు— తస్కరించాడు.

దా రి దో పి డి

మహబూబ్‌నగర్‌జిల్లా వెంకటాపురం—వింజమూరురోడ్డుపై కర్రలు ధరించిన ఎనిమిదిమంది వ్యక్తులు ఎడ్లబండిపై వెళుతున్న ముగ్గురు వ్యక్తులపై దాడిచేసి, ఒకరిని పంపి బస్తాసూకలు, నూనె డబ్బాలు ఎత్తుకు పోయారు.

15వ తేదీ రాత్రి తుపాకులు, కర్రలు ధరించిన పది పన్నెండుమంది బందిపోట్లు మెదక్‌జిల్లా బాన్‌పల్లిగ్రామానికి చెందిన రాయన్న అనే వ్యక్తి గుడిసెలో ప్రవేశించి 8మంది రూపాయల విలువైన బంగారు నగలను తస్కరించారు. గ్రామస్థులు వారిని తరుముగా వారిలో ఒకరు కాల్పులజరుపడంలో యిద్దరు గ్రామస్థులకు గాయాలు తగిలాయి.

——:o:——

200 మంది పికెటర్ల అరెస్టు

విజయవాడ, ఆగస్టు 18: మొన్న ఇక్కడి లాయరా కార్యాలయం ముందు పికెటింగ్ చేసినందుకు 100 మంది మహిళల సహా మొత్తం 200 మంది అరెస్టు అయినారు.

MEDICAL

హోమియోపతి డాక్టర్ (బిస్మిల్లాన్‌సహ) దరఖాస్తు చేయుంది. వివరములకు
Board of Homeopathic Practitioners, Punjab, Fazilka(Punjab)

FINANCIAL

నేడు రూ. 900 — పెట్టుబడి (రేటు పెట్టి 90% తిరుమానాడు రూ. 1000 — సంపాదించి. వివరములు: Ranjanas, 22, Madley Road, Madras-17.

భా ర త ప్ర భు త్వ ము
కమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ
వైర్‌లెస్ ఆపరేటర్లకు పరిశీలన ఆధారిత (ప్రాక్టికల్) మంజూరునకు పరీక్ష

1954 నిబంధనల ప్రకారము వైర్‌లెస్ టెలిగ్రాఫ్ టెలిఫోన్ యిస్కు వివిధ తరగతులు/ఇండియన్ వైర్‌లెస్ టెలిగ్రాఫ్ (రేడియో టెలిగ్రఫీ) (కమర్షియల్ రేడియో ఆపరేటర్స్) సర్టిఫికేట్ ఆఫ్ ప్రాక్టికల్ మరియు ఆపరేటర్ వైర్‌లెస్ టెలిగ్రఫీ లైసెన్సులు, తప్పనిసరి ఆ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించుటకుగాను, కమ్యూనికేషన్ల మంత్రిత్వశాఖ (వైర్‌లెస్ ప్లానింగ్ అండ్ కోఆర్డినేషన్ వింగ్) వారు పరీక్షల నడుపుతున్నారు. ఈ పరీక్ష (ప్రారంభించబడ కేంద్రములు, మరియు తేదీలు యీ క్రింది విధముగా పొందగలవు.

బొంబాయి సెంట్రల్ టెలిగ్రాఫ్ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ టి ఇ ఎస్ టి ఐ ఇన్ డస్ట్రియల్ ఎస్టేట్, మహిం, బొంబాయి— 400016. I వ తరగతి: పార్టు I : 21—10—74, పార్టు II : 24—10—74, II వ తరగతి పార్టు I : 21—10—74 పార్టు II : 22—10—74, స్పెషల్ తరగతి: 22—10—74 రేడియో టెలిఫోన్: మేరిటైమ్ 4—11—74 ఏరోనాటికల్ 8—10—74 (ఏర్‌ఇండియాఆఫీసు: బొంబాయి రిపోర్టు)

కలకత్తా జార్జి టెలిగ్రాఫ్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్, 136, బిపిన్ బిహారి గంగూలీ వీధి, కలకత్తా —700012. I వ తరగతి: పార్టు I : 21—10—74 II; II వ తరగతి : పార్టు 21—10—74, పార్టు II : 11—10—74.

పూనా ఇండస్ట్రియల్ టెలిగ్రాఫ్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్ ఎస్.టి, పూనా—7, II వ తరగతి: పార్టు 21—10—74, పార్టు II 14—10—74. ప్రత్యేక తరగతి 14—10—74, రేడియో టెలిఫోన్ మెరిటైమ్: 17—10—74.

కాలికోట్ ఏ. వి. వరేక్ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్, కాలికోట్, II వ తరగతి— పార్టు I 21 10—74. పార్టు II: 7—10—74 ప్రత్యేక తరగతి 7—10—74 రేడియో టెలిఫోన్ మెరిటైమ్ 10—10—74.

దరఖాస్తు ఫారములు మరియు వివరములు పొందగోరువారు వారిని ఉపయోగించు వైర్‌లెస్ అడ్వయిజర్, గవర్నమెంటు ఆఫ్ ఇండియా, మినిస్ట్రీ ఆఫ్ కమ్యూనికేషన్స్, సర్దార్ పటేల్ భవన్, పార్లమెంటు వీధి, న్యూఢిల్లీ— 110001 వారినుండి పొందవచ్చును. భర్తీ చేసిన దరఖాస్తులు (కాపీచేయబడిన బి.సి.ఐ. లేక ఒరిజినల్ ఫీజులు వగైరాలతో అందుకోవటకు ఆఖరుతేదీ — రేడియో టెలిఫోని, (ఏరోనాటికల్ పరీక్షకు 9—9—74 మరియు మిగిలిన తరగతులకు కిందగీత ప్రాక్టికల్ పరీక్ష సర్టిఫికేట్‌కు: 31—8—74 వ తేదీ.

పూరి మొదటి/రెండవ తరగతి సర్టిఫికేట్‌కు హాజరగు అభ్యర్థులు పై రెండు విభాగములకు పైన పరీక్ష (ప్రకటింపబడిన కేంద్రములలో ఒకేరోజున పూర్తి చేయవలెను. ఈ పరీక్షలు అర్హతనిచ్చు పరీక్షలు మాత్రమే. ఇవి బాలిలు భర్తీ చేయుటకు లేక శిక్షణ యివ్వటకు కుదుపబడు పరీక్షలు మాత్రము కావు. davp 713(1)/74

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం — మత్స్యశాఖ
వేలము నోటీసు

మత్స్య శాఖవారిచే స్వాధీనం చేసికొనబడిన ఈ క్రింద సమోదైన యాంత్రికపు నావలను (విడివిడిగా నావలను, ఇంజనులను) "ఉన్నవి ఉన్నట్లుగా" పరతులపై (శీఘ్రయవాణి) మత్స్యశాఖ అసిస్టెంటు డైరెక్టరు వారిచే మంగళవారం తేది 27—8—74 వగలు 3 గంటలకు మచిలీపట్నం బందరు రోడులోని మత్స్యశాఖ ఇన్‌స్పెక్టరు వారి కార్యాలయంవద్ద బహిరంగముగా వేలము వేయబడును. పాటలో పాల్గొనువారు బోటు లేక ఇంజను ఒక్కింటికి రూ. 500 లు చొప్పున ధరావతు చెల్లించవలెను

2 వేలం పరతులు నావల ఇంజనుల వివరములు విజయవాడ మత్స్యశాఖ అసిస్టెంటు డైరెక్టరు వారి కార్యాలయముముందు ఆఫీసుపని వేళలలో ఏరోజైనా రూ. 2 లు (రెండు రూపాయలు) పారుగాని మనియార్డరు ద్వారానో చెల్లించి పొందవచ్చును,

3 నావలు, ఇంజనుల చూడదలచినవారు మచిలీపట్నం పిషరీస్ ఇన్‌స్పెక్టరుగారి ఆఫీసు పనివేళలలో ఏరోజైనా కడపటివారి వివరములు తెలిసికొనవచ్చును.

పోతో 126 యొక్క ఇంజను కాకినాడ బోటు బిల్డింగు యార్డులో యున్నది. కావలసినవారు డిప్యూటీ డైరెక్టరు బోటు బిల్డింగు వారి అనుమతితో చూడవచ్చును.

వేలం చేయబడు నావల, ఇంజనుల వివరములు:

వరుస నెంబరు	నావ వివరం		నావ పొడవు	ఇంజను వివరం
1	పీటరు	4	25 అడుగులు	బక్ 10 హెచ్ పి.
2	ఎంబి	23	25 —డిటో—	—డిటో

Grams : TECHNOLOGY Phone 38298

జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలాజికల్ యూనివర్సిటి, ఆంధ్రప్రదేశ్

కాంప్ : కాలేజి ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ & ఆర్కిటెక్చర్, సైఫాబాద్, హైదరాబాద్-500028

1974-75 సం.లో ఇంజినీరింగ్ కాలేజి, అనంతపూరు నందు ఎం. టెక్ డిగ్రీ కార్యక్రమం

1974—75 విద్యా సంవత్సరంలో సై కోర్సులలో ప్రవేశమునకు రాష్ట్రపతి ఉత్తర్వు జి. ఒ. ఎం. ఎస్. నెం. 453 ఎడ్యుకేషన్—జనరల్—అడ్మినిస్ట్రేషన్—(ఎస్ పి ఎస్—బి) తేది 3—7—1974 ననుసరించి ఇచ్చితముగా అనుమతింపబడును.

కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్, అనంతపూరు— 515002 నందు ఈ క్రింది ఎం. టెక్ కోర్సులలో ప్రవేశమునకు దరఖాస్తులు ప్రిన్సిపాల్‌వారికి 2—9—74 తేదికలోగా అందునట్లు కోరబడుచున్నది.

(1) ఎం. టెక్— సివిల్ ఇంజినీరింగ్—స్ట్రక్చరల్ ఇంజినీరింగ్.
(2) ఎం. టెక్— ఎలెక్ట్రికల్ ఇంజినీరింగ్—పవర్ సిస్టమ్స్.
(3) ఎం. టెక్— మెకానికల్ ఇంజినీరింగ్—రిఫ్రిజిరేషన్ అండ్ ఏర్‌కండిషనింగ్.

దరఖాస్తు ఫారము, ప్రాస్పెక్టసులను అభ్యర్థన మీద ప్రిన్సిపాల్, కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్, అనంతపూర్— 515002 వారినుండి పొందవచ్చును. ప్రతి అభ్యర్థన లోనూ రిజిస్ట్రారు, జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్శిటీ, సైఫాబాద్, హైదరాబాద్—500028 పేరున జనరల్ పోస్టాఫీసు, హైదరాబాద్‌నందు మార్చు కొనుటకు వీలుగా రెండు రూపాయలు విలువగల క్రాస్‌చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరును, మరియు స్వంత చిరునామా గల, 1 రూపాయి స్టాంపులు అంటించిన 10 X 25 సెం. మీ. సైజుగల కవరు జతపరచి పంపవలెను. తేది 10—8—1974కు పూర్వం డ్రా చేసిన పోస్టల్ ఆర్డర్లు అంగీకరింపరు.

రిజిస్ట్రార్.

Grams : "TECHNOLOGY" Phone : 38298

జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలాజికల్ యూనివర్సిటి, ఆంధ్రప్రదేశ్

కాంప్ : కాలేజి ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ & ఆర్కిటెక్చర్ సైఫాబాద్, హైదరాబాద్

1974-75 సం.లో బి. ఆర్క్ డిగ్రీ కోర్సు, డిప్లొమా యిన్ అప్లయిడ్ ఆర్ట్స్ మరియు డిప్లొమా యిన్ ఫొటోగ్రఫీలో ప్రవేశములు.

1974—75 విద్యాసంవత్సరమునకు సై కోర్సులలో ప్రవేశములు రాష్ట్రపతి ఉత్తర్వు జి. ఒ. ఎం. ఎస్. నెం. 453 ఎడ్యుకేషన్ జనరల్—అడ్మినిస్ట్రేషన్ (ఎస్ పి ఎస్— బి) తేది 3—7—1974లో ననుసరించి ఇచ్చితముగా అనుమతింపబడును.

కాలేజి ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ అండ్ ఆర్కిటెక్చర్, సైఫాబాద్, హైదరాబాద్—500028 నందు ఈ క్రింది కోర్సులలో ప్రవేశము కొరకు దరఖాస్తులు ప్రిన్సిపాల్ వారికి తేది 2—9—1974 లోపు అందునట్లు కోరబడుచున్నది.

(1) బి. ఆర్కిటెక్చర్.
(2) డిప్లొమా యిన్ అప్లయిడ్ ఆర్ట్స్
(3) డిప్లొమా యిన్ ఫొటోగ్రఫీ.

బి ఆర్క్ కోర్సుకు దరఖాస్తు చేయుటకు ఇంటర్మీడియెట్ లేక సమాన పరీక్షలో మాథమాటిక్స్ మరియు ఫిజిక్స్ సైన్సస్ నందు కనీసము 50 శాతం లేక అంతకు మించిన మార్కులు పొందిన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేయుట కర్హులు. కాని షెడ్యూలు కులము మరియు షెడ్యూలు తెగకు చెందిన అభ్యర్థులకు మాత్రము ఇంటర్మీడియెట్ లేక సమాన పరీక్షలో మాథమాటిక్స్ మరియు ఫిజిక్స్ సైన్సస్‌నందు 40 శాతం లేక అంతకుమించి మార్కులు పొందియున్నను దరఖాస్తు చేయుటకర్హులు.

డిప్లొమా యిన్ అప్లయిడ్ ఆర్ట్స్ & డిప్లొమా యిన్ ఫొటోగ్రఫి

ఎస్ ఎస్ సి లేక సమాన పరీక్ష ఉత్తీర్ణులయిన అభ్యర్థులు దరఖాస్తును చేయుట కర్హులు

దరఖాస్తు ఫారములు మరియు ప్రాస్పెక్టసులను అభ్యర్థన మీద ప్రిన్సిపాల్, కాలేజి ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ అండ్ ఆర్కిటెక్చర్, సైఫాబాద్, హైదరాబాద్—500028 వారినుండి పొందవచ్చును. ప్రతి అభ్యర్థనతోబాటు రిజిస్ట్రార్, జవహర్‌లాల్‌నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్శిటీ, హైదరాబాద్—500028 పేర్న జనరల్ పోస్టు ఆఫీసు హైదరాబాద్‌నందు మార్చుకొనుటకు వీలుగా డ్రా చేసిన రు. 2—00 క్రాస్డ్ పోస్టల్ ఆర్డరును మరియు స్వంత చిరునామా గలిగి 10 సెం.మీ X 25 సెం. మీ. సైజు కవరును 1 రూపాయ స్టాంపులు అంటించి జతపరచి పంపవలెను. తేది 10—8—1974 తేదీకి ముందు డ్రా చేసిన పోస్టల్ ఆర్డర్లు అంగీకరించబడవు.

రిజిస్ట్రార్.

హైదరాబాదులోని గాంధిభవన్‌లో స్వాతంత్ర్యదినోత్సవంనాడు జరిగిన పతాకావిష్కరణ దృశ్యం. ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, పి. సి. సి. అధ్యక్షులు శ్రీ వి. వెంకట నారాయణ, సభాపతి శ్రీ పీదరల రంగారెడ్డి, హోం—ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, నెక్కలుగల మంత్రులు, శాసనసభ్యులు ఈ పతాకోత్సవంలో పాల్గొన్నారు.

రు. 30 వేల ఇరిగేషన్ ప్రాజెక్టు పని రు. 3 వేలతో పూర్తి

(స్వకీయ విలేఖరి)

తిరుపతి, ఆగస్టు 18: శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాంగణంలో, జాతీయ సేవా పథకం నిర్వహించే యువత 15 రోజులు పాల్గొనిన "పరిశుభ్రత, ఆరోగ్యం సై యువజన పోరాటం ఉద్యమం" కార్యక్రమంలో భాగంగా నెయ్యి చెరువులు నీటిపారుదల సౌకర్యం కల్పించే ఒక ప్రాజెక్టును అరిగి చురుగ్గా కరంగా పూర్తి ప్రయత్నానికి అప్పగించారు.

ఈ ప్రాజెక్టుకు రు. 30 వేలు అంచనాలు వుండేది. కాని గ్రామస్థులు యిచ్చిన రు.3వేల విరాళంతోనే మంచీర్లు ఈ ప్రాజెక్టు పనిని పూర్తి చేయగలిగారు.

ఎస్. వి. యూనివర్శిటీ ఎన్. ఎస్. ఎస్. కార్యక్రమం సమన్వయకర్త డా. వెంకట శేషయ్య తమ నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించారు.

అనారోగ్యం లేదా పరిశుభ్రతలపై దృష్టి పోరాట ఉద్యమ కార్యక్రమం ముగింపు సందర్భంగా జరిగిన సభలో నివేదికను సమర్పిస్తూ 430 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని, వీరిలో 96 మంది వైద్య విద్యార్థులని, వీరంతా 74 గ్రామాలలో గ్రామస్థులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారని తెలిపారు.

ఎస్. వి. మెడికల్ కాలేజి ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. ఎస్. ఎస్. దాస్ తమ నివేదికను సమర్పిస్తూ, తమ విద్యార్థులు 16 గ్రామాలను సందర్శించారని, 8 గ్రామాలలో 6647 మంది టీకాలు వేశారని, 41 మంది నీటి బావులలో మందులను నీటిని పరిశుభ్రం చేశారని, 21 మురికి గుంటలను ధ్వంసం చేశారని తెలియజేశారు. ఎస్. ఎ. హరియుంటల్ కాలేజి ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీ జి.వి.ఆర్. జయ రామప్పగుప్తా తమ నివేదికలో తమ కాలేజి మంచీర్లు అక్కరాల్ పల్లి హరిజనవాడలో 18 ఏండ్లుగా పూడి పేరుపోయిన మంచినీటి బావిని త్రవ్వి హరిజన వాడకు మంచినీటి సౌకర్యం కల్పించారని తెలియచేశారు.

సెనెట్ హాలులో జరిగిన ఈ సభకు మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డా. కృష్ణమోహన్ అధ్యక్షత వహించారు.

ముఖ్యతిథి డా. జగన్నాథరెడ్డి మాట్లాడుతూ ఎస్. ఎస్. ఎస్. ప్రారంభ యిచ్చే ఆర్థిక సహాయంతో రాష్ట్ర ప్రభుత్వాల ద్వారానూ విశ్వవిద్యాలయాల ద్వారా అందజేయడం ఉపయోగపడుతుందని మాట్లాడారు.

శారదా ఎడ్యుకేషనల్ సొసైటి

జూనియర్ కళాశాల

హనుమాన్‌పేట, సాంబమూర్తి రోడ్, విజయవాడ-3

ఇంటరు ఇంగ్లీషు, తెలుగు మీడియం

తరగతులకు అడ్మిషన్లు ప్రారంభమైనవి.

సీట్లు పరిమితం. వెంటనే సంప్రదించండి.

డాక్టర్ బి. వి. రంగారావు, అధ్యక్షుడు. | కృష్ణ భరతశాస్త్రి, కార్యదర్శి.

స్వాతంత్ర్య దినోత్సవాలు

విజయవాడ, ఆగస్టు 18 : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని పట్టణాలలోను, గ్రామసీమలలోనూ పతాకావిష్కరణలోత్సవాలు జరిగాయి. పాఠశాలలో బాలలకు మిఠాయిలు పంచిపెట్టారు.

ఆకివీడు :— సంచాయతి కార్యాలయం వద్ద శ్రీ నీరుమల్లరామకృష్ణారావు యంగ్‌మన్స్ అసోసియేషన్ కార్యాలయం వద్ద శ్రీ పి.శేషయ్య, సమితి కార్యాలయంవద్ద శ్రీ పి. వి. ఎల్.తిమ్మరాజు, ఉన్నతపాఠశాలవద్ద శ్రీ పి. వి. సుబారావు జాతీయ పతాకావిష్కరణజరిపారు. వివిధ కార్యాలయాలలోనూ, విద్యాసంస్థలవద్ద జాతీయ జండాలుఎగురవేశారు. రిక్షాకార్మికులకుయంగ్ మన్స్ అసోసియేషన్‌వారు బనియనులుఇచ్చారు.

తాడేపల్లిగూడెం :—రాష్ట్ర కార్యాలయంవద్ద తహసీల్దార్ శ్రీ పి. ఎం. ఇనాక్, ఉన్నతపాఠశాలవద్ద శ్రీ చర్ల సత్యనారాయణ జాతీయ పతాకాలు ఎగురవేశారు. శ్రీ సత్తి శేషయ్య జాతీయ జండాను ఎగురవేశారు గాంధిజీ, కస్తూరిబా విగ్రహాలకు పూలమాలలు వేశారు.

టపునూరులోనూ మునిసిపల్ స్పెషల్ ఆఫీసరు పతాకాన్ని ఎగురవేశారు. విద్యార్థుల పూరేగింపు జరిపారు. బాలలకు మిఠాయి పంచిపెట్టారు.

అనకాపల్లి :— కోట్నీపిస్పెషల్ మునిసిపల్ ప్రాథమిక పాఠశాలవద్ద శ్రీ కనకం అప్పలనరసయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పేద విద్యార్థులకు రు. 200 బహూకరించారు. శ్రీ ఎస్. సి.హెచ్. శర్మ ప్రసంగించారు.

సంతమాగులూరు :—సంతమాగులూరు సంచాయితీ సమితి కార్యాలయం వద్ద అధ్యక్షులు శ్రీ వింతావీరయ్య పతాకాన్ని ఆవిష్కరించారు. బి. డి. ఒ. శ్రీ ఎస్. సి.హెచ్. వెంకటరత్నం ప్రసంగించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద శ్రీ రాధాకృష్ణమూర్తి పతాకావిష్కరణ జరిపారు.

చెల్లచెరువుగ్రామంలో గాంధిమహాత్ముని విగ్రహాన్ని సమితి అధ్యక్షులు ఆవిష్కరించారు.

విజయవాడలో

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా గిరిజన సహకార సంస్థ వారు 12 సైకిళ్లు రిక్షాలను గిరిజనులకు పంపిణీ చేశారు.

పట్టాకెక్కరు శ్రీ ఎస్. జెనర్జీ పతాకావిష్కరణ చేశారు. గిరిజనులకు రిక్షాలు అందచేశారు. శ్రీయుతులు ఎస్. వి. రెడ్డి, పాలపర్తి సీతయ్య, ప్రసంగించారు.

బాబూరాజేంద్రప్రసాద్ కాంగ్రెసు కార్యాలయం వద్ద శ్రీ పాతిన చిన్ని జండా ఎగురవేశారు. శ్రీ అత్మూరి సూర్యనారాయణ అధ్యక్షత వహించారు. శ్రీ శామ్యుల్, శ్రీ జె. సూర్యనారాయణ ప్రసంగించారు. శ్రీ టి. వెంకటేశ్వర్లు, శ్రీ రాయన అప్పారావు మిఠాయి పంచిపెట్టారు.

శ్రీ కృష్ణవేణి విద్యామందిర్ పాఠశాల వద్ద ఉత్సవానికి శ్రీ కాటేపాటి వీరేశం అధ్యక్షత వహించారు. శ్రీ భట్ల నెనుమర్తి కృష్ణమూర్తి జండా ఎగురవేశారు. శ్రీ ఎ. చిన్మయ లింగశాస్త్రి స్వాగతం చెప్పారు.

నెల్లూరిపేట సంజీవయ్య పార్కులో జె. ఆశీర్వాదం ఆధ్వర్యంలో ఫాదర్‌సబాస్టియన్ జండా ఎగుర వేశారు. ఫాదర్ జార్జి అధ్యక్షత వహించారు. శ్రీ దానిపండుపై వందన సమర్పణ చేశారు.

—:o:—

గమనిక

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాదు, ఆగస్టు 18: 18.8.74 న తేది ఆంధ్రపత్రిక మొదటి పేజీ 4వ కాలంలో సొంతిటి ప్రాజెక్టు అను శీర్షికతో వెలువడిన వార్తలో సొంతిటి ప్రాజెక్టు నిర్మాణానికి ప్రణాళిక సంఘం కేంద్రజలవిద్యుత్ సంఘం లేదా మంత్రి "అభించినది" అనడానికి బదులు పొరపాటుగా అభించుచున్నది అని ప్రచురితమైనది. దానిని పాఠకులందరు దయచేసి పొరపాటుకు చింతిస్తున్నాము—సం.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.

గుంతకల్ రైల్వే డివిజన్ మార్పుకు కేంద్రం విముఖత

హైదరాబాద్, ఆగస్టు 18 : గుంతకల్లు రైల్వే డివిజన్ ప్రస్తుతం దక్షిణ రైల్వే కింద వుంది. దీనిని దక్షిణ మధ్య రైల్వేలో చేర్చాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చేసిన సూచనను కేంద్రప్రభుత్వం తిరస్కరించింది.

నిన్న శాసనసభలో పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ చనుమోలు వెంకట్రావు ఈ విషయాన్ని ప్రకటించారు.

రైల్వే డివిజనులను ఒక మండలం నుంచి మరొక మండలంలోకి మార్పు చేయడం భాషను బట్టి, రాష్ట్రాల సరిహద్దులను బట్టి కాక, పరిపాలనా సౌలభ్యం, నిర్వహణ సామర్థ్యం వగయిరా దృష్ట్యా జరుగుతుందనేదికేంద్రంవాదనగా ఉందని ఒకరి ప్రశ్నకు సమాధానంగా మంత్రి వివరించారు.

ఇప్పటి రైల్వే మండలాలు ఇప్పటి డివిజనులతో సంతృప్తికరంగా పనిచేస్తున్నవనీ అభిప్రాయాన్ని కూడా కేంద్రప్రభుత్వం వ్యక్తం చేసిందని మంత్రి వివరించారు.

ముఖ్య ప్రకటన

మెసర్స్ జఫార్ & కంపెనీ 132 తిరువళ్ళిక్కేణి హైరోడ్, మద్రాసు - 5 వారు తేది 1 జూలై 1974 నుండి మద్రాసు నగరములో తమ యేజెంట్లుగా నియమింపబడి యున్నారని "జిందా తిలిస్‌మాత్" మరియు "ఫరూకి టూత్ పౌడర్" ఉపయోగించు వారికి మరియు వర్తకులు కండరికి మెసర్ కార్ఖానా జిందా తిలిస్మాత్, హైదరాబాద్‌వారు తెలియజేయుటకు సంతోషిస్తున్నారు. మేనేజింగ్ పార్ట్నర్.

కార్ఖానా జిందా తిలిస్మాత్, హైదరాబాద్.

ఆపరేషన్ అవసరం లేకుండానే మొలలు ముడుచుకు పోయేటట్లు చేసే అద్వితీయమైన ఔషధం

దురదను అరికట్టుతుంది—నిమిషాల్లో బాధను తగ్గిస్తుంది!

న్యూయార్క్: విజ్ఞాన శాస్త్ర పరిశోధన వల్ల ఒక క్రొత్త నివారణ పద్ధతి కనుగొనబడింది. ఆపరేషన్ అవసరం లేకుండానే ఎండబోయే మూలవ్యాధి పీడితులకు అత్యంత ఆశ్చర్యకరమైన నిశ్చితత కలిగింది. వైద్యుల పరిశీలన వల్ల ఈ విషయం రుజువయింది. బాధ మరియు దురద నుండి వెంటనే ఉపశమనం కలిగి మొలలు ముడుచుకు పోయి మాను పట్టడం గమనించబడింది. 10 నుండి 20 సంవత్సరాలుగా బాధ పడుచున్న రోగులు కూడ "ఇక ముందు మూలవ్యాధి సమస్య కాదు" అని చెబుతున్నారట!

ఈ అసాధారణ పౌడరు ప్రిపరేషన్ హెచ్ (అప్లికేటర్ సహా) 50 గ్రా. లేక 30 గ్రా. ట్యూబ్ కొనండి.

మూలవ్యాధి గురించి వివరణాత్మకమైన చిన్న పుస్తకం (25 పైసల తపాలా బిళ్లలను పంపి) ఒక ప్రతిని ఉచితంగా తెప్పించుకోండి. నేడే ఈ చిరునామాకు వ్రాయండి: డిపార్ట్‌మెంట్ PH-42. పోస్టు బాక్స్ నం. 10133, బొంబాయి-400 001

*Regd. User of TM : Geoffrey Manners & Co. Ltd. | 144 PH-42 Tel

గోపాలకృష్ణ ప్రొడక్షన్స్ ఆగస్టు 22

వీరసుమంగళి

దర్శకులు కె.హేమాంబరధరరావు

నిర్మాత: పైగా గోపాలకృష్ణ

విడుదల! విజయం ఆటతో

తల్లి తండ్రుల
ప్రేమాను రాగాలకు
కన్నబిడ్డల
మనోభావాలకు
మధ్య సంఘర్షణ!
ఈ సంఘర్షణకు
కారణం ఎవరు?
పెద్దలా?
పిన్నలా?
చూడండి!



పూర్ణా లిమిటెడ్

మంచితనానికి తావేలేదు! మనిషిగా మనలో బేధాలేదు!
మనసుకు మమతకు విలువే లేదు! ఏది లేని బ్రతుకే లేదు!

అన్నపూర్ణా వారి

60 బంగారుకలలు

ఈస్ట్‌మన్‌కలర్

నిర్మాత: D.మధుసూదనరావు B.A., దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు

వ రోజు



NVKR

VOLTAS

మీ లాభములను చెడిపోకుండా నిలవుంచుకొనే ఆధునిక విధానం!

ఆధునికం ఎందుచేతననగా అది ఫ్రియాన్-ఆధారముగా గలది

ప్రపంచమంతటా, ఆనుటు ఫ్రియాన్-ఆధారముగా గల కోల్డ్ స్టోరేజ్‌నే ఉపయోగింపనవిలసించుచున్నారు.

ఫ్రియాన్ అనగా : నిప్పంటుకొనిది, విషప్రభావరహితం, పేలనిది.

మరియు ఫ్రియాన్-ఆధారముగాగల కోల్డ్ స్టోరేజ్‌లు:
- నడుపుట సులభం - నిర్వహణ సులభం,
- పొదుపైనవి (విద్యుచ్ఛక్తి ఖర్చుల్లో అదా)
- ఇమిడికైన చిన్న సైజు,

ఈ సౌకర్యములన్నీ పొందండి, వీటితో పాటు మా కచ్చితమైన ఇంజినీరింగ్, రూపొందించే అర్హతగల కౌశల్యం, మరియు సమ్మతమైన అమ్మకాల-అనంతర సర్వీస్ మీరు అభించును.

Carrier

కోల్డ్ స్టోరేజ్ పక్వీకరణ వోల్టాస్ నుంచి- చల్లబరచుటలో నం-1

వోల్టాస్ లిమిటెడ్
బొంబాయి · కలకత్తా · న్యూఢిల్లీ · మద్రాసు
బెంగుళూరు · లక్నో · పాట్నా · అహ్మదాబాద్
సికింద్రాబాద్ · కొచ్చిన్ · జమ్‌షెడ్‌పూర్.

CV-106-203 TEL